
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు
చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు
రాష్ట్రంలో సూపర్ హిట్. చంద్రబాబు
నాయకత్వంలో రైతులు, వృద్ధులు సహా
అన్ని వర్గాలకు మేలు జరుగుతోంది.
హామీల్లో 70% పైగా నెరవేర్చిన ఏకైక
ప్రభుత్వం ఇదేనని ప్రజల్లో నమ్మకం
పెరుగుతోంది.



ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



శుక్రవారం 10.10.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 | సంచిక - 174 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00


# 'డీఎస్సీ -2026'కు సిద్ధం అవ్వండి

**ఇచ్చిన మాట ప్రకారమే నవంబర్‌లో టెట్, 2026 జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ!**

**డిఎస్సీ, స్పెషల్ డిఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కండి**

**11 జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కార్యాచరణ**

**విద్యాప్రమాణాలపై అధ్యయనానికి బెస్ట్ టీచర్లను సింగపూర్ పంపిస్తాం**

**పాఠశాల, ఇంటర్మీడియట్, కళాశాల విద్యపై మంత్రి నారా లోకేష్ సమీక్ష**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రతిఏటా డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన హామీకి కట్టుబడి ఈ ఏడాది నవంబర్ చివరివారంలో టెట్, 2026 జనవరి లో డీఎస్సీ నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ నిర్వహించి, టీచర్ పోస్టులను భర్తీ చెయ్యాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, కళాశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... టెట్, డిఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కావాలని అన్నారు. కొత్త డిఎస్సీ నిర్వహణ తర్వాత వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరేలా ప్రణాళిక అమలుచేయాలని సూచించారు. 2026 జనవరి లో నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ, స్పెషల్ డిఎస్సీ నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలకు సంబంధించి 423 విన్నపాలు తమ దృష్టికి రాగా, మిగతా 2లో...

## లంచగొండి వైద్యుడ్ని సర్వీసు నుండి తొలగింపుకు ఆదేశం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మానసిక వైకల్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు సదరం సర్టిఫికెట్ జారీకి తండ్రి నుంచి లంచం డిమాండ్ చేసిన ఒక ప్రభుత్వ వైద్యుడ్ని తక్షణమే విధుల నుండి తొలగించాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు.

ఏప్రిల్ 2022లో జరిగిన ఈ సంఘటనలో మానసిక సమస్యలతో బాధపడుతున్న ఒక బాలికకు సదరం సర్టిఫికెట్ జారీ చేయడానికి వైయస్సార్ కడప జిల్లా ప్రభుత్వ సర్వజనాసుపత్రి (జిజిహెచ్)లో పిల్లల మానసిక వైద్య నిపుణుడిగా పనిచేస్తున్న ఒక డాక్టరు ఆ బాలిక తండ్రి నుంచి రూ.10,000 లంచాన్ని అడిగారు. అంత ఇచ్చుకోలేనని...రూ.5,000 వరకు ఇవ్వగలనని తండ్రి ప్రాధేయపడ్డారు. వైద్యుడు అంగీకరించకపోవడంతో దిక్కుతోచని ఆ తండ్రి చివరిగా రూ.7,000 ఇచ్చేందుకు సిద్ధపడ్డాడు. అయినా రూ.10,000 ఇవ్వాల్సిందేనని, అది కూడా రెండ్రోజుల్లో ఏర్పాటు చేయాలని ఆ వైద్యుడు గడువు పెట్టాడు. గతిలేని పరిస్థితుల్లో ఆ తండ్రి జిల్లా కలెక్టర్ నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు.

ఈ విషయాన్ని పరిశీలించాలని అధికారులు అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)ను కోరగా, వారు విచారణ చేపట్టారు. మిగతా 2లో...

## మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాలకు మాస్టర్ ప్లాన్

- రైతుసేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించండి
- భూసారం పెంపుతో లాభసాటిగా సేంద్రీయ సాగు
- రాష్ట్రంలో రైతు బజార్లను ఆధునీకరించండి
- రైతుకు ధర దక్కాలి... వినియోగదారునికి ధర తగ్గాలి
- వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. గురువారం సచివాలయంలో వ్యవసాయశాఖ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్ పై సీఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ నెల 11వ తేదీన ప్రధాని మోదీ ప్రారంభించనున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనపై కూడా సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రైతులకు లాభం రావాలి... వినియోగదారునికి ప్రయోజనం కలగాలి. ఈ విషయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతు బజార్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. పత్తికొండలో ఇటీవల కాలంలో టమాటో పంటకు ధర తగ్గింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పంటను రైతు బజార్లకు తరలించి.. వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలి. కోల్డ్ చైన్ లాంటి వ్యవస్థలను ఉపయోగించుకుని టమాటో పంటలకు ధర తగ్గకుండా చూసుకోవాలి. రైతు బజార్లను ఆధునీకరించాలి. అర్బన్ ప్రాంతాల్లో రైతు బజార్ల ఆధునికీకరణకు భూమి ఎంత వరకు అవసరమవుతుందో అంచనా వేయాలి. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు మిగతా 2లో...

## పన్ను భారంలేని విధానం జీఎస్టీ 2.0



● ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్)** సామాన్యుడికి జీఎస్టీ ద్వారా పరోక్షంగా కూడా ఎటువంటి పన్ను భారం లేకుండా, ప్రయోజనాలు కల్పించడమే లక్ష్యంగా జీఎస్టి లో రెండు స్లాబుల విధానం తీసుకురావడం, జరిగిందని ఈ విధానం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయల్లో నష్టం జరుగుతున్నా, ప్రజలకు భారం లేని జీఎస్టీ విధానం పై క్షేత్రస్థాయివరకు అవగాహన కల్పిస్తున్నాయని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రం వేదికగా తెలుగుదేశం పార్టీ వాణిజ్యవిభాగం, వాణిజ్య పన్నుల విభాగం సంయుక్త ఆధ్వర్యంలో, గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సుకు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ కుద్దూస్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న ప్రజలకు ప్రయోజనం మిగతా 2లో...

## రహదారుల అభివృద్ధికి ప్రణాళిక



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రంలో రహదారుల పరిస్థితిని మరింత మెరుగుపరచ డానికి ఈ ఏడాది దాదాపు రూ. 2,500 కోట్లతో సక్రమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు ఆర్ & బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.

శనివారం విజయవాడ ఈఎన్సీ కార్యాలయం లో ఆర్ & బి శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి ఆయన రాష్ట్రంలో రహదారుల నాణ్యత, అభివృద్ధి ప్రణాళికలను చర్చించారు. చీఫ్ ఇంజినీర్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రహదారుల పరిస్థితిని పర్యవేక్షించాలి అని మంత్రి సూచించారు.

మంత్రిగారు ముఖ్యంగా పూర్తి పాడైన లేదా ధ్వంసమైన రహదారులను ప్రాధాన్యత క్రమం లో మూడు గ్రూపులుగా విభజించి అభివృద్ధి చేయాలని, గతంలో నేషనల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ & క్రెడిట్ రిస్క్ ఇన్ఫర్మేషన్ ఫండేషన్ కింద రద్దయిన 650 కిమీ రహదారుల పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే, నేషనల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ కాంట్రాక్టర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ పనులను త్వరితగతిన మిగతా 2లో...

## ఆ నాలుగు నగరాలు కలిపి మెగా సిటీ!

- సీఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్
- గుంటూరు విజయవాడ మధ్య పెరుగుతున్న భూముల ధర
- రియల్ ఎస్టేట్ అభివృద్ధి చేసే దిశగా అడుగులు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్) :** రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు సీఆర్డీఏ ద్వారా పలు రకాల ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. మంగళగిరి, గుంటూరు, విజయవాడ నగరాలను కలుపుతూ మెగాసిటీ ఏర్పరిచేస్తే అమరావతి ప్రాంతం బాగా అభివృద్ధి మిగతా 2లో...

## ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పోషణ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అంబేద్కర్ గురుకులాలు, ఎస్సి సంక్షేమవసతి గృహాల్లో వాటర్ ఇన్ లైన్ క్లోరినేషన్, సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ ఏర్పాటుకు టాటా ట్రస్ట్ ముందుకొచ్చింది. గురువారం నాడు వెలగపూడి సచివాలయంలో టాటా ట్రస్ట్ ప్రతినిధులు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, ఎస్సి సంక్షేమవసతి గృహాల్లో వాటర్ ఇన్ లైన్ క్లోరినేషన్, సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ ఏర్పాటు, గురుకులాలు, వసతి గృహాల్లో వంట మనుషులకు నాణ్యమైన ఆహారం తయారీపై శిక్షణ, మిగతా 3లో...

## నకిలీ మద్యం నియంత్రణకు చర్యలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎక్సైజ్ మరియు భుగర్భ గనుల శాఖామాత్యులు కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈమేరకు గురువారం ఎపి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం నివారణకు ఎక్సైజ్ శాఖలోని ఎన్ఫోర్సుమెంట్ విభాగం సమర్ధవంతంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. నవోదయం కింద ఇప్పటికే 21 జిల్లాలను సారా రహిత జిల్లాలుగా చేయడం జరిగిందని వివరించారు. అక్రమ మద్యం నియంత్రణపై ఇప్పటికే ముఖ్యమంత్రి వర్యులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఎట్టిపరిస్థితుల్లోను రాష్ట్రంలో అక్రమ మద్యం నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి రవీంద్ర పునరుద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్ఫోర్సుమెంట్ ను మరింత కట్టుదిట్టం చేయడం జరిగిందని దాంతో రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల మిగతా 3లో...

## మైనారిటీ యువతకు అవకాశాలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు ఖతార్ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూటమి ప్రభుత్వం కల్పించడంలో భాగంగా ప్రత్యేకంగా ఎంపిక ఇంటర్వ్యూ లను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఏపీ ప్రభుత్వం, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (ఓఎంసిఏపీ)ద్వారా ఖతార్ దేశంలోని దోహా ప్రాంతంలో హోమ్ కేర్ నర్స్ (రిజిస్టర్డ్ నర్స్) ఉద్యోగాల కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు.అర్హులైన మైనారిటీ వర్గాల యువతీ యువకులు ఈ క్రింద తెలపబడిన రిజిస్ట్రేషన్ లింక్ (http://naipunyam.ap.gov.in/) ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

హోమ్ కేర్ నర్స్ ఉద్యోగానికి దరఖాస్తు చేసే యువతీ యువకుల వయస్సు 21 నుంచి 40 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. బి.ఎస్సీ లేదా జి.ఎన్.యమ్ నర్సింగ్ విద్యార్హత ఉండి, అనుభవం కూడా ఉండాలన్నారు.

## త్వరలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు పెండింగ్ రాయితీలు చెల్లింపు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు త్వరలోనే పెండింగ్ రాయితీలు చెల్లించేందుకు అవసరసమైన చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖపై మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. స్టార్టప్ ల వృద్ధిలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత సమర్థంగా తీర్చిదిద్దాలి. మిగతా 3లో...

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పోషణ

(మొదటి పేజీ తరువాయి)

జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి టెక్నికల్ సపోర్ట్ కి టాటా ట్రస్ట్ సహకారం అందించే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. కుప్పం, కొండపి నియోజకవర్గాల్లోని గురుకుల పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్ట్ గా సివేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని మంత్రి స్వామి కోరారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ..... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య , ఆరోగ్యం, పోషణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేద విద్యార్థుల విద్య, సంక్షేమంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. పేద విద్యార్థుల అభ్యున్నతే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# త్వరలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు పెండింగ్ రాయితీలు చెల్లింపు



(మొదటి పేజీ తరువాయి)

మరో రెండు నెలల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వెయ్యి సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీపైనా సమావేశంలో చర్చించారు. రేపటి కేబినెట్ సమావేశంలో క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీని ప్రవేశపెట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్, ఇన్నోవేషన్ సొసైటీ, స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ పైనా సమావేశంలో చర్చించారు.

**పెట్టుబడుల ఆకర్షణకు ఆయా పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు :** రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు ఆయా పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఈడీబీ సమావేశంలో మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఆయా పెట్టుబడుల ప్రస్తుత స్థితిపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో గూగుల్, సత్వా, టీసీఎస్, ఏఎన్ఎస్ ఆర్ వంటి కంపెనీలు త్వరితగతిన తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్లస్టర్ వారీగా పరిశ్రమల స్థాపనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. వచ్చే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యం. ఇందుకు టాప్-100 డెవలపర్స్, ఐటీ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్ మెంట్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఏపీటీఎస్ ఎండీ సూర్యతేజ, ఎస్.పి మల్లికా గార్గ్, ఏపీఎస్ఎఫ్ఎల్ ఎండీ గీతాంజలి శర్మ, ఆర్టీఐహెచ్ సీఈవో పి.ధాత్రి రెడ్డి, ఆర్టీజీఎస్ అడిషనల్ సీఈవో సౌర్యమాన్ పటేల్, ఈడీబీ సీఈవో శశికాంత్ వర్మ, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, జీఎం విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం నియంత్రణకు చర్యలు



(మొదటి పేజీ తరువాయి)

పనితీరు బాగా మెరుగుపడిందన్నారు.అదే విధంగా రాష్ట్రంలో 5 ప్రాంతాల్లో ల్యాబ్ లను ఏర్పాటు చేసి అవసరమైన తనిఖీలు చేసి నాణ్యమైన మద్యం సరఫరాకు తగిన చర్యలు చేపట్టినట్టు తెలిపారు.నకిలీ మద్యం తయారీ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని గత ప్రభుత్వం నకిలీ మద్యం విషయంలో చాలా ఉదాసీనంగా వ్యవహరించిందని కూటమి ప్రభుత్వం వచ్చాక నకిలీ మద్యం తయారీపై దృష్టి సారించిందని పేర్కొన్నారు.ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి సామాన్యుడికి కూడా అందుబాటులో నాణ్యమైన మద్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు.నకిలీ మద్యం విషయాన్ని కూడా ప్రతిపక్షం రాజకీయం చేయడం దారుణమని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు.

ఫేక్ ప్రచారాలతో ఉద్దేశ్య పూర్వకంగా వైసిపి ప్రజల్లో భయభ్రాంతులు సృష్టించాలని ప్రయత్నిస్తోందని నకిలీ మద్యంపై విష ప్రచారానికి తెరలేపారని ఏ కారణంతో చనిపోయినా నకిలీ మద్యంతో ముడిపెట్టి ప్రచారం చేస్తున్నారని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.నకిలీ మద్యంపై మాజీ సియం తన సొంత మీడియాలో విష ప్రచారం చేయిస్తున్నారని తప్పుడు కథనాలపై విచారణ జరిపించి నిజా నిజాలు నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు.ప్రింట్ మీడియా లేదా ఎలక్ట్రానిక్ మీడియా లేదా సోషల్ మీడియాలో గాని తప్పుడు కథనాలు,ప్రసారాలు ద్వారా ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నాలు చేసే వారిపై బిఎన్ఎస్ 353 (భారతీయ న్యాయ సంహిత)కింద అదే విధంగా తప్పుడు వార్తలు,ప్రసారాలు ద్వారా ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేసిన వారిపై బిఎన్ఎస్ 356 కింద కేసులు నమోదు చేసి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.2019-2024 గత ప్రభుత్వ హయంలోని నకిలీ మద్యం అంశాలపై కూడా పూర్తిగా దర్యాప్తు చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ శాఖామంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

అన్నమయ్య జిల్లా ములకల చెరువు నకిలీ మద్యం కేసుకు సంబంధించి అసిస్టెంట్ కమీషనర్ ఎన్ఫోర్సుమెంట్ ఆధ్వర్యంలో తనిఖీలు 30 కేస్ల నకిలీ మద్యాన్ని,కొన్ని కార్టన్లు,ఫేక్ లేబుళ్లు,క్యాప్ సీలింగ్ పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని మంత్రి రవీంద్ర చెప్పారు. తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాస్ కు ఈనకిలీ మద్యం కేసుతో సంబంధం ఉందని,జయచంద్రా రెడ్డి అనే వ్యక్తికి కూడా భాగస్వామ్యం ఉందని ఇబ్రహీంపట్నానికి చెందిన జనార్ధన్ అనే వ్యక్తి షాపులపైనా తనిఖీలు జరిగాయని జనార్ధన్ సోదరుడు అద్దెపల్లి జగన్ మోహన్ రావును కూడా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.ఇబ్రహీంపట్నంలోని ఏఎన్ఆర్ బార్ కు ఈ కేసుతో సంబంధం ఉందని టీడీపీకి చెందిన జయచంద్రారెడ్డిపై వెంటనే పార్టీపరంగా చర్యలు తీసుకున్నామని,నిర్లక్ష్యం వహించిన ఎక్సైజ్ ఎస్ఐని సస్పెండ్ చేశామని వివరించారు. ఈసంఘటనకు బాధ్యులైన వారి అందరిపైనా చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోడవం జరుగుతుందని తెలిపారు.కాగా నకిలీ మద్యం కేసుతో సంబంధం ఉన్న తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాసరావుపై వైసీపీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని మంత్రి రవీంద్ర అన్నారు. ఈమీడియా సమావేశంలో ఎక్సైజ్ శాఖ కమీషనర్ శ్రీధర్,ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యను పరిష్కరిస్తా

- **మత్స్యకారులకు భరోసా ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**
- **తీర ప్రాంత కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం**
- **వంద రోజుల్లో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేస్తా**
- **మూడు రోజుల్లో మళ్లీ వస్తా**
- **ఉప్పాడ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ వెల్లడి.**



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** నేను డిప్యూటీ సీఎం గానో, ఎమ్మెల్యేగానో ఉప్పాడకు రాలేదు. ఓ మత్స్యకారుడి బాధను అర్థం చేసుకోవడానికి వారి ఇంట్లోని సభ్యుడిగా, వారిలో ఒకడిగా వచ్చాను. నాకు మత్స్యకారులు పడుతున్న వేదన, వేట కోసం పడుతున్న యాతన తెలిసింది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పరిశ్రమల ద్వారా సముద్రంలో కలుస్తున్న కలుషిత జలాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే కనీసం 100 రోజుల సమయం కావాలని, అందరూ మెచ్చే, అందరికీ నచ్చే పరిష్కారాన్ని చూపించే బాధ్యతను తాను తీసుకుంటానని వెల్లడించారు. పిఠాపురం నియోజక వర్గంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని పరిశ్రమల కలుషిత జలాలు నేరుగా సముద్రంలో కలుస్తుండటంతో జరుగుతున్న నష్టాన్ని అరికట్టేందుకు, అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లేందుకు తగిన సమయం కావాలన్నారు. ఉప్పాడ మత్స్యకారులంతా దీనిపై చేతులు పైకి ఎత్తి అభిప్రాయం తెలియజేయాలని బహిరంగ సభలోనే రిఫెరండం కోరారు. పిఠాపురం నియోజకవర్గం, ఉప్పాడ కొత్తపల్లి గ్రామంతోపాటు చుట్టు పక్కలనున్న గ్రామాల్లో కొన్ని ఫార్మా పరిశ్రమల కాలుష్యం కారణంగా మత్స్య సంపద దెబ్బ తింటోందని, వేట కష్టం అవుతోందని గత కొద్దిరోజులుగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళనల దృష్ట్యా సమస్యను పరిష్కరించేందుకు, మత్స్యకారుల వేదన వినేందుకు పవన్ కళ్యాణ్ మత్స్యకారులతో మాటామంతీ కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించారు. అనంతరం ఉప్పాడ సెంటర్లో గురువారం బహిరంగసభలో ప్రసంగించారు. ఈ సభలో పవన్ మాట్లాడుతూ "పరిశ్రమలను మత్స్యకారులెవరూ వద్దు అనడం లేదు. పరిశ్రమల వల్ల వస్తున్న కాలుష్యాన్ని మాత్రమే వారు వ్యతిరేకిస్తున్నారు. ఇది మత్స్యకారులకు అభివృద్ధి మీద ఉన్న అవగాహనకు నిదర్శనం. రాష్ట్ర అభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతి కీలకం. పరిశ్రమలు వస్తేనే రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది. ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. దీన్ని మనసుతో అర్థం చేసుకున్న మత్స్యకారులకు కృతజ్ఞతలు. అయితే మత్స్యసంపదను, వారి జీవనభృతిని దెబ్బతీస్తున్న కాలుష్యాన్ని అరికట్టడంపై ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు తగిన సమయం కావాలి. తీర ప్రాంతంతో పాటు పిఠాపురం చుట్టు పక్కల ప్రాంతాల్లోకి పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం మీద కూడా ఆడిట్ చేయాలని జిల్లా అధికారులను కోరుతున్నాం. దీనిపై ఓ ప్రత్యేకమైన కమిటీ వేసి సమస్యను గుర్తించడమే కాదు.. దాని పరిష్కారాన్ని చూపేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం.

**కాలుష్యాన్ని సముద్రంలోకి వెళ్లి పరిశీలిస్తా :** మత్స్యకారుల సమస్యపై ఏదో ఒకటి చెప్పి, చప్పట్లు కొట్టించుకొని వెళ్లిపోవడానికి నేను రాలేదు. మీలో ఒకడిగా సమస్యను వింటాను. అర్థం చేసుకుంటాను. నా సోదర మత్స్యకారులు తమ బాధలో ఏదైనా మాట అంటే పడతాను. ప్రస్తుత కాలుష్య సమస్య ఇప్పటిది కాదు. 2005 ప్రాంతంలోనే నక్కపల్లి సెజ్ కు, ఇక్కడి పరిశ్రమల స్థాపనకు వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అనుమతులు ఇచ్చారు. గతంలో పెట్టిన పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్య సమస్యను పరిష్కరించేందుకు, అసలు క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని చూసేందుకు నేరుగా ఓ పడవలో సముద్రంలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నాను. మరో రెండు, మూడు రోజుల్లో ఇక్కడకు వచ్చి సముద్రంలోకి వెళ్లి కాలుష్య సమస్యను తెలుసుకుంటాను. మత్స్యకారులు మనసున్న వారు. ఎవరికీ అపకారం చేయాలని, పొట్ట కొట్టాలని అనుకోరు. వేటకు వెళ్లేవారికి కాస్త కోపం సహజం. ఆ కోపంలో నన్ను ఏమైనా అన్నా, పడటానికి నేను సిద్ధంగానే ఉన్నాను.

అయితే పారిశ్రామిక వేత్తలను కొందరు రాజకీయ నాయకులు మత్స్యకారులను అడ్డు పెట్టుకొని బెదిరించినా, భయపెట్టినా సహించేది లేదు. మత్స్యకారులు కూడా అలాంటి వారి వలలో పడొద్దని కోరుతున్నాను. పరిశ్రమల కాలుష్యం వల్ల ఇబ్బంది పడుతున్న వారికి ఎలాంటి పరిహారం అందాలి..? దానికున్న మార్గాలను కూడా విపులంగా చర్చిస్తాం.

**ఆక్వా రంగం అభివృద్ధికి చర్యలు :** రాష్ట్రంలో ఆక్వా రంగానిది కీలకమైన స్థానం. రూ.1.3 లక్షల కోట్ల ఆదాయం వస్తోంది. ప్రత్యక్షంగా 3.72 లక్షల మందికి, 15 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తోంది. అలాంటి ఆక్వా రంగంలోనూ కాలుష్య సమస్యలున్నాయి. గతంలో భీమవరంలో ఆక్వా పార్కు గురించి జరిగిన వివాదంలో పోలీసు కేసులు మిగిలాయి తప్ప, సమస్యకు పరిష్కారం రాలేదు. మత్స్యకారులకు సంబంధించిన పిఠాపురం నియోజకవర్గంలోని సమస్యకు పరిష్కార మార్గం రాష్ట్రం మొత్తం మీద ఓ రోల్ మోడల్ కావాలి. దీన్ని రాష్ట్రమంతటా అమలు చేసేలా సర్వ ఆమోదిత మార్గం తీసుకొస్తాం. జనసేన పార్టీ విధానం కూడా పర్యావరణానికి చేటు చేయని అభివృద్ధి ప్రస్థానం. దాన్ని కచ్చితంగా అమలు చేస్తాం. తెలంగాణ తరహాలో పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను పూర్తిస్థాయిలో శుద్ధి చేసే ప్రణాళికను పటిష్టంగా అమలు చేస్తాం. దానికి ముందున్న మార్గాలను వెతుకుతాం.

**తీర ప్రాంత రక్షణ గోడను నిర్మించే బాధ్యత నాది :** ఉప్పాడ ప్రాంతంలో మరో కీలకమైన సమస్య తీర ప్రాంత కోత నివారణ. ఏటా 20 నుంచి 25 మీటర్ల ప్రాంతం కోతకు గురవుతోంది. దీనిపై ఇప్పటికే దృష్టి సారించాం. వేగంగా తీర ప్రాంతం కోతకు గురవుతున్న నేపథ్యంలో కోస్టల్ రెగ్యులేటరీ అథారిటీ అధికారులు కూడా ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. దానికి పరిష్కార మార్గాలను సూచించారు. అధికారులు తీర ప్రాంతం రక్షణ గోడ నిర్మాణ నిమిత్తం రూ.323 కోట్లు అవసరం అవుతుందని ప్రతిపాదనలు పంపారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు సమావేశాలు అయ్యాయి. ఈ నెల 14వ తేదీన మరో సమావేశం ఉంది. కచ్చితంగా కేంద్ర పెద్దలను ఒప్పించి అయినా ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణాన్ని ప్రారంభించే బాధ్యత నేను తీసుకుంటాను. అయితే భారీ స్థాయి నిధులు కావడంతో దశలవారీగా వచ్చేలా చూస్తాను. దీనిపై కేంద్రం సానుకూలంగానే ఉంది. దీంతో పాటు రూ.5.65 కోట్ల నిధులతో ఉప్పాడ %-% కోనపాపపేట మార్గం నిర్మాణం త్వరలో జరగనుంది. సముద్ర రక్షణ గోడ నా హయాంలోనే పూర్తవుతుంది. నా మీద నమ్మకం ఉంచండి. నేను మీలో ఒకడిగానే ఇక్కడి సమస్యలను పరిష్కరించేలా దృష్టి పెడతాను" అన్నారు.

ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ , శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు , పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ , పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నేత మర్రెడ్డి శ్రీనివాసరావు , పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సంక్షేమంపై డీజీపీ ప్రత్యేక దృష్టి పోలీస్ అధికారుల సంఘం కృతజ్ఞతలు



మంగళగిర్ని( జర్నలిస్ట్ ఫైల్ ) : డీజీపీతో ప్రత్యేక సమావేశం ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘ సభ్యులు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ను గురువారం కలిసి పోలీస్ ఫోర్స్ సంక్షేమానికి డీజీపీ తీసుకుంటున్న చర్యలపై కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా ప్రతి పోలీస్ ఆఫీసర్ ఆరోగ్య తనిఖీలకు సుమారు ఏడు కోట్లు మంజూరు చేయడం, గత ప్రభుత్వం ఆగిపోయిన గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పునరుద్ధరణ చేయించి పీసీ నుండి ఏఎస్ఐ వరకు ఇరవై ఐదు లక్షలు, ఎస్ఐ నుండి ఎస్పీ వరకు ముప్పై ఐదు లక్షలు, ఐపీఎస్ అధికారులకు నలభై ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం, వివాహ, వైద్య రుణాల కోసం ప్రతినెల ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం, మెరిట్ స్కాలర్షిప్ కోసం నాలుగు కోట్ల అరవై లక్షల రూపాయలు కేటాయించడం వంటి అంశాలు డీజీపీ నేతృత్వంలో చేపట్టబడ్డాయి.

పోలీస్ యూనిట్ ఆస్పత్రులలో మందుల సౌకర్యం కోసం మూడు కోట్లు, అంతర్జాతీయ యోగా దినోత్సవం, మహానాడు, ప్రధాన మంత్రి కార్యక్రమాల్లో డైట్ చార్జెస్ కోసం ఐదు కోట్లు, తక్షణ మరణ సహాయ నిధి కింద లక్ష రూపాయలు, అదనపు కార్పస్ పండు కింద మూడు కోట్లు, గ్రేహౌండ్స్ బ్యారెక్స్ కోసం రెండు కోట్లు ఆరవై లక్షలు, మంగళగిరి ఆరవీ బెటాలియన్లో అమరవీరుల స్తూపం కోసం యాభై లక్షల రూపాయలు మంజూరు చేయడం వంటి సంక్షిప్త చర్యలు కూడా అమలు చేశారు.

అంతేకాక, పీసీ నుండి ఏఎస్ఐ వరకు అంత్యక్రియల ఖర్చులు, బందోబస్తు కార్యక్రమాల్లో వసతి, భోజన సౌకర్యాలను సంబంధిత యూనిట్ అధికారులకు సర్కులర్ ద్వారా అందించడం, సివిల్ పీసీ నుండి హెచ్సీ పీటీపీలో అడ్డంకులను తొలగించడం వంటి అంశాలను కూడా డీజీపీ చర్చించారు.

ఈ సమావేశంలో పోలీస్ అధికారుల సంఘం డీజీపీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇంతకాలంలో మంచి డీజీపీని అందించిన నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ ఫోర్స్ సంక్షేమం కోసం తీసుకున్న ఈ చర్యలు ఉత్సాహకరమని అధికారులు పేర్కొన్నారు.

# సిబిఐ సి పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గం




గుంటూరు( జర్నలిస్ట్ ఫైల్ ) : ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ అఫ్ ఇండైరెక్ట్ ట్యాక్స్ అండ్ కస్టమ్స్ ( సిబిఐసి ), ఆంధ్రప్రదేశ్ యూనిట్ 25 మందితో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏర్పాటుచేసుకున్నారు. గురువారం గుంటూరు రింగ్ రోడ్ లోని కస్టమ్స్, జిఎస్టీ అప్పీల్స్ కార్యాలయంలో పెన్షనర్ల సంఘం రాష్ట్రస్థాయి ఎన్నిక మరియు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్ష పదవి కి గుంటూరుకు చెందిన టి. వివేకానంద ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శి గా విజయవాడకు చెందిన గద్దె తిలక్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం. దేవరాజన్ (తిరుపతి), బి. రాజేశ్వరరావు (గుంటూరు), ఎ. సత్యనారాయణ (రాజమండ్రి), పర్వతనేని ప్రసాద్ (విజయవాడ) ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శి పదవికి పి.వి.సత్యనారాయణ (గుంటూరు), పి. భీమ్ ప్రసాద్ (ఏలూరు), కె. వి. అప్పలాచార్యులు (కాకినాడ), పివిఎ నరసింహం (వైజాగ్) ఎన్నికయ్యారు. కోశాధికారి గా పి. కోటేశ్వరరావు (గుంటూరు), సిజిహెచ్ఎస్ ఎ. పి కో-ఆర్డినేటర్ గా గుమ్మడి సీతారామయ్య చౌదరి (గుంటూరు), విజయవాడ కో- ఆర్డినేటర్ గా పి. భాగ్యరావు (విజయవాడ), మహిళా రిప్రెజెంటేటివ్ గా కె. సాంబ్రాజ్యం (గుంటూరు) పదవులు దక్కించుకున్నారు. సర్కిల్ సెక్రటరీ లుగా గుంటూరుకు ఎన్. ఎస్. నగేష్ బాబు, విజయవాడకు పి. భాగ్యరావు, ఏలూరుకు ఎస్.కె. హుస్సేన్, కాకినాడకు టి. వెంకట్రావు, విశాఖపట్నంకు ఎం. వినోద్ కుమార్, నెల్లూరుకు ఇక్రముల్లా షా, తిరుపతికు ఇనయతుల్లా ఎన్నికయ్యారు. సంఘం గౌరవాధ్యక్షులుగా సెంట్రల్ ఎక్సైజ్ శాఖ విశ్రాంత చీఫ్ కమిషనర్ సి.పి.రావు, గౌరవ సలహాదారులుగా ఐ ఆర్ ఎస్ క్యాడర్ కు చెందిన విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్లు బి. సీతారామయ్య, పి.వి. రమణ మూర్తి, నర్రా వెంకటేశ్వర్లు ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా జిఎస్టీ సూపరింటెండెంట్లు కె.పి.సాగర్, ఎం. గిరిబాబు వ్యహరించారు. నూతన కార్యవర్గం రెండేళ్ల పాటు పనిచేస్తుంది. సెంట్రల్ జిఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్, విశ్రాంత చీఫ్ కమిషనర్ బి. హరే రామ్, అఖిల భారత కస్టమ్స్, జిఎస్టీ ఉద్యోగ సంఘనాయకులు ఎం. నాగరాజు, కె. యుగంధర్, బి. నవీన్ రాజు, సూర్యదేవర రమేష్ బాబు, గాదె శ్రీనివాసరెడ్డి తదితరులు నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# డీఎస్సీ నూతన ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ చేపట్టడం హర్షనీయం: ఏపీటిఎఫ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఏపిటిఎఫ్ ప్రాతినిధ్యం మేరకు మెగా డీఎస్సీ- 2025 నూతన ఉపాధ్యాయులకు కొత్త పాఠశాలల ఎంపికను వెబ్ ఆప్షన్స్ ద్వారా కాకుండా రాష్ట్రంలోని ఎస్జీటీలందరికీ మాన్యువల్ కౌన్సిలింగ్ చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హృదయ రాజు, ఎస్.చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నిర్ణయం ద్వారా నూతన ఉపాధ్యాయులు సంతృప్తితో ఉన్నారని తెలిపారు. నూతన ఉపాధ్యాయులను దృష్టిలో పెట్టుకొని సానుకూల నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వానికి ఏపీటీఎఫ్ నాయకులు ధన్యవాదములు తెలిపారు.

# ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు నగదు రహిత చికిత్స అందించాలి

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్లకు నెట్వర్క్ హాస్పిటళ్లలో పూర్తిస్థాయిలో నగదు రహిత వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీ ఉత్సవకు వినతిపత్రం సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్ బాష, కార్యవర్గ సభ్యులు కలిసి, నెట్వర్క్ హాస్పిటళ్లలో ప్రస్తుతం కొన్ని సందర్భాల్లో నగదు వసూళ్లు జరుగుతున్నాయని పేర్కొంటూ, హాస్పిటల్ యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేసి పకడ్బందీగా క్యాష్లెస్ చికిత్స అమలుచేయాలని కోరారు.

సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీ ఉత్సవ స్పందిస్తూ, "తప్పనిసరిగా హాస్పిటల్ యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేయిస్తాను. సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాము" అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాష, జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి యు. సుమిత్రా దేవి, జిల్లా సంయుక్త కార్యదర్శులు కోటాసాహెబ్, వి. కార్తీక్, నగర శాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, నగర శాఖ ఉపాధ్యక్షులు నాగారాజు, కోశాధికారి శ్రీనివాస్, మహిళా విభాగ నాయకులు రమణి, మయూరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సిబ్బందిపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆర్టీసీ సిబ్బందిపై ఆన్డ్యూటీ సమయంలో దాడులు పెరుగుతున్న నేపథ్యంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ పిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ విషయంపై ఆర్టీసీ వైస్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావుకి గురువారం లేఖ సమర్పించినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా అసెంబ్లీలో స్త్రీశక్తి పథకం విజయానికి కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది కీలకపాత్ర పోషించారని ప్రశంసించినప్పటికీ, అదే సిబ్బందిపై దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.

స్త్రీశక్తి పథకం అమలులో తక్కువ బస్సులతో 100%-%150 మంది వరకు ప్రయాణికులు ఎక్కడం వల్ల డ్రైవర్లు, కండక్టర్లు తీవ్రమైన ఒత్తిడిలో పనిచేస్తున్నారని తెలిపారు. ఇటువంటి సమయంలో కొంతమంది అల్లరి మూకలు, తాగుబోతులు సిబ్బందిపై దూషణలు, దాడులు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అని అన్నారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని యూనియన్ సూచించింది.

ఈ మేరకు లేఖలో పలు సూచనలు చేశారు. సిబ్బందిపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ సిబ్బందిపై దాడులు చేస్తే కూటమి నాయకులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని, ప్రయాణికులు సిబ్బందికి సహకరించాలని పిలుపునివ్వాలని కోరారు. బస్సులలో, బస్టాండ్లలో దాడులు చేసిన వారిపై తీసుకునే చర్యల గురించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. స్త్రీశక్తి బస్సుల్లో ఎక్కడ పడితే అక్కడ బస్సు ఆపడం సాధ్యం కాదని, కేవలం బస్ స్టాప్లలోనే ప్రయాణికులు ఎక్కేలా ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రయాణికులు టిక్కెట్టుల కోసం సరిపడా చిల్లర తెచ్చుకోవాలని, ఉచిత ప్రయాణికులు ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

స్త్రీశక్తి పథకం మరింత సమర్థవంతంగా అమలవ్వాలంటే కొత్త బస్సులను పెంచి, తగిన సిబ్బంది నియామకాలు చేయాలని వారు డిమాండ్ చేశారు. బస్సుల సంఖ్య పెంచకపోతే, సిబ్బంది పనిభారం వేసవి కాలంలో అధికమై అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, దీంతో స్త్రీశక్తి పథకానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉద్యోగులు రాత్రింబవళ్లు కష్టపడుతూ ప్రజల సౌకర్యం కోసం పనిచేస్తున్నారని, వారిని రక్షించడం సంస్థ, ప్రభుత్వ బాధ్యత అని వారు స్పష్టం చేశారు. ఉద్యోగుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా స్త్రీశక్తి పథకం మరింత విజయవంతం అవుతుందని ఇ.యు నాయకులు పలిశెట్టి దామోదరరావు, జి.వి.నరసయ్య అభిప్రాయపడ్డారు.

# మద్రాసు హైకోర్టు తీర్పుపై సుప్రీంలో విజయ్ సవాల్

## సిట్ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నదని ఆరోపణ

**చెన్నై, అక్టోబరు 9:** తమిళనాడులోని కరూర్‌లో టీవీకే చీఫ్ విజయ్ నిర్వహించిన ప్రచార సభలో తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 60 మందికిపైగా గాయపడ్డారు. ఇక ఈ ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీవీకే పార్టీ సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. సిట్ దర్యాప్తును దేశ అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. ఐపీఎస్ అధికారి అశ్రా గార్గ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను టీవీకే సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఘటనపై దర్యాప్తునకు హైకోర్టు రాష్ట్ర పోలీసు అధికారులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. తమ పార్టీ పట్ల సిట్ పక్షపాతంతో వ్యవహరిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. కాగా, కరూర్ ఘటన విషయంలో విజయ్ తీరును మద్రాసు హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టిన విషయం తెలిసిందే. తొక్కిసలాట జరిగిన వెంటనే టీవీకే అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్ అక్కడ నుంచి మాయం కావడం, ఆయనపై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోకపోవడాన్ని తీవ్రంగా తప్పు పట్టింది. ఇదేం రాజకీయ పార్టీ అంటూ టీవీకేని విమర్శించిన జస్టిస్ ఎన్ సెంథిల్‌కుమార్ తొక్కిసలాట మరణాల తర్వాత అక్కడి నుంచి ఆ పార్టీకి చెందిన బాధ్యులందరూ పారిపోయారని, ఎవరూ బాధ్యతను తీసుకోలేదని మండిపడ్డారు.

ముఖ్యంగా పిల్లలు, మహిళలు మరణించడాన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయమూర్తి టీవీకే వ్యవహార శైలిని ఖండించారు. దుర్ఘటన పట్ల టీవీకే కనీసం పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయలేదని, ఆ పార్టీ నాయకుడి మానసిక స్థితికి ఇది అద్దం పడుతుందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తును కోరుతూ దాఖలైన పిటిషన్‌ని తిరస్కరించిన కోర్టు సీనియర్ ఐపీఎస్ అధికారి, నార్త్ జోన్ ఐజీ అస్రా గర్గ్ నేతృత్వంలో సిట్‌ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఘటనపై 'సిట్' దర్యాప్తు మొదలైంది. సిట్‌లో తనతోపాటు మరో ఇద్దరు ఐపీఎస్ స్థాయి అధికారులు సహా 11మంది పోలీసు అధికారులు ఉన్నారని సిట్ ప్రధాన అధికారి గార్గ్ చెప్పారు. ఘటనాస్థలాన్ని సిట్ అధికారులు పరిశీలించారు.




# బీహార్ కూటముల్లో సీట్ల తకరారు

## అడిగిన సీట్లు ఇవ్వాల్సిందే - లేదంటే మా దారి మాదే

### తేల్చి చెబుతున్న చిన్నపార్టీలు - తలపట్టుకుంటున్న కూటమి నేతలు

### కొలిక్కిరాని సీట్ల సర్దుబాటు - రేపే తొలి దశ నోటిఫికేషన్

**పాట్నా, అక్టోబర్ 9:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదునుపెడుతున్నారు. శుక్రవారం 10వ తేదీన తొలి దశ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండగా, సీట్ల సర్దుబాటుపై పార్టీలు దృష్టి సారించాయి. అధిక బీహార్‌లో ఎన్‌డీఏ, మహాఘట్ బంధన్ కూటములు ఉన్న విషయం తెలిసిందే. ఈ కూటముల మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. శుక్రవారం తొలి దశ నోటిఫికేషన్ రానుంది. ఈ నేపథ్యంలో కూటముల్లోని ఆయా పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుకు ప్రాథమిక చర్చలు ప్రారంభమయ్యాయి. కూటముల్లోని చిన్న పార్టీలు ఈసారి తమకు గతం కంటే ఎక్కువ స్థానాలు పట్టుబడుతున్నాయి. అధికార ఎన్‌డియే కూటమిలో సీట్ల పంపకాలపై ఇప్పటికే నేతల మాటల యుద్ధం జరుగుతోంది. కీలక భాగస్వామి, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ఈ సారి తమకు 45-50 స్థానాలు ఇవ్వాల్సిందే, లేదంటే తమ దారి తాము చూసుకుంటామని బిజెపి పెద్దలకు తేల్చిచెప్పారు. మరో కేంద్ర మంత్రి, హెచ్ఏఎం అధినేత జితన్ రామ్ మాంజీ కూడా కూటమి నేతలకు అల్టిమేటమ్ జారీ చేశారు. తమకు 15 సీట్లకు తక్కువ కాకుండా చూడాలని ప్రతిపాదించారు. అయితే, బిజెపి అగ్రనాయకత్వం మాత్రం ఆచితూచి అడుగులేస్తోంది. ఎన్‌డియేలో కీలక భాగస్వామ్య పార్టీలైన బిజెపి- జెడియులు చెరో 103, 102 స్థానాల్లో పోటీ చేయాలని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. మిగిలిన 38 స్థానాలను కూటమిలోని పార్టీలకు సర్దుబాటు చేయడానికి బిజెపి పెద్దలు, సిఎం నితీశ్ కుమార్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. చిరాగ్‌కు 20 సీట్లు, మాంజి, ఉపేంద్ర కుష్వాహకు 10, 8 సీట్లు కేటాయించాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు ఎన్‌డియే వర్గాలు తెలిపాయి. రెండు మూడు రోజుల్లో కూటమి నేతల మధ్య చర్చలు కొలిక్కి వస్తాయని, సీట్ల సర్దుబాటుపై ప్రకటన ఉంటుందని బిజెపి నేతలు చెబుతున్నారు. ఇప్పటికే చిరాగ్‌తో తమ పార్టీ అగ్రనాయకత్వం చర్చలు జరుపుతోందని, అంతా సర్దుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అటు మహాఘట్ బంధన్‌లో కూడా సీట్ల సర్దుబాటుపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. అయితే, మహాఘట్ బంధన్‌లోని ఆయా పార్టీల సిట్టింగ్ ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో ప్రచారం ప్రారంభించాలని ఆదేశించినట్లు పార్టీ వర్గాల సమాచారం. అనధికారిక సమాచారం ప్రకారం, ఆర్‌జెడీ ఈసారి 130 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేయనుందని, కాంగ్రెస్ 50 సీట్లలో అభ్యర్థులను నిలబెట్టే అవకాశముంది. వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఐ(ఎంఎల్), సిపిఐ(ఎం) మొత్తం 35 స్థానాలు, లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జెపి) పరాస్ వర్గానికి 2 సీట్లు, జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) 6 సీట్లు లభిస్తాయని మహాఘట్‌బంధన్ వర్గాలు తెలిపాయి. కూటమిలో అతిపెద్ద పార్టీగా ఆర్‌జెడి అత్యధిక సీట్లలో పోటీ చేయనుంది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వీ యాదవ్ బరిలో దిగనున్నారు. ఈసారి రెండు నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్లు ఆర్‌జెడి వర్గాలు తెలిపాయి. కొంతమంది కాంగ్రెస్ నాయకులు మొదట్లో 70 సీట్లకు పైగా డిమాండ్ చేయగా, రాహుల్ గాంధీ - తేజస్వీ యాదవ్ మధ్య జరిగిన సమావేశం తర్వాత 50 సీట్లకు అంగీకారం కుదిరిందని సమాచారం. గత ఎన్నికల్లో దాదాపు 9శాతం ఓట్లతో కాంగ్రెస్ 19 సీట్లు గెలుచుకుంది. ఈ సారి తమకు ఎక్కువ స్థానాలు కేటాయించాలని కాంగ్రెస్ నేతలు వాదించినట్లు తెలుస్తోంది. కానీ మహాఘట్ బంధన్‌లో ఐక్యతను కాపాడటానికి, కాంగ్రెస్ పార్టీ రాజీ ఫార్ములాకు అంగీకరించాలని నిర్ణయించుకుని ఉండవచ్చు అని సమాచారం. గత ఎన్నికల్లో సిపిఐ(ఎంఎల్) అత్యుత్తమ ఫలితాలు సాధించడంతోపాటు, ఆర్‌జెడి, కాంగ్రెస్‌కు అనేక నియోజకవర్గాల్లో సహాయ పడింది. దాంతో ఈసారి మహాఘట్ బంధన్‌లో వామపక్షాలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఈసారి సిపిఐ (ఎంఎల్) 20 స్థానాల్లో, సిపిఐ 8, సిపిఎం 7 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. సీమాంచల్, మగధ్, తిర్హట్ ప్రాంతాల్లో మహాపక్షాలకు పటిష్టమైన కేడర్‌తోపాటు గతంలో ఎన్‌డియేలో భాగమైన ముఖేష్ సాహ్ని వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) ఈసారి మహాఘట్‌బంధన్‌తో చేతులు కలిపింది. విఐపికి 20 స్థానాలు కేటాయించే అవకాశముంది. జెఎంఎం సీమాంచల్, జార్ఖండ్ సరిహద్దులోని ఆరు స్థానాల్లో పోటీ చేయనుంది. పశుపతి కుమార్ పరాస్ వర్గమైన లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జెపి-ఆర్‌వి)కి రెండు సీట్లు దక్కనున్నాయి. ఇదిలా ఉండగా, మహాఘట్ బంధన్‌లోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుకు సంబంధించిన రెండు రోజుల్లో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి, తుది నిర్ణయం తీసుకుంటామని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. కూటమిలోని పార్టీల మధ్య సీట్లకు సంబంధించి ఎలాంటి తకరారు లేదని, ఒకసారి అంతా కూర్చుని మాట్లాడుకుంటే సర్దుకుంటుందని పేర్కొన్నారు. మరోవైపు ప్రశాంత్ కిశోర్, అసదుద్దీన్, అరవింద్ కేజ్రీవాల్ కూటములతో సంబంధం లేకుండా ఒంటరిగా బరిలోకి దిగనున్నాయి. కేజ్రీవాల్ ఇప్పటికే 'ఆప్' తరఫున 11 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. ఎంఐఎం అధినేత మాత్రం ముస్లిం ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో పోటీ చేయడానికి కసరత్తు చేస్తున్నారు. ఏదిఏమైనా రెండు మూడు రోజుల్లో కూటముల మధ్య సీట్ల సర్దుబాటుకు సంబంధించి ప్రకటన వెలువడే అవకాశముంది.

# దీపావళికి కాలిఫోర్నియాలో ప్రభుత్వ సెలవు



**కాలిఫోర్నియా, అక్టోబరు 9:** భారత్‌లో ఎంతో పవిత్రంగా జరుపుకునే దీపావళి పండుగకు అమెరికాలోని కాలిఫోర్నియాలో గుర్తింపు దక్కింది. దీపావళిని రాష్ట్ర పండుగగా గుర్తించింది. ఆ రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించింది. ఈ మేరకు ఏబీ-268 బిల్లుపై కాలిఫోర్నియా గవర్నర్ గ్యావిన్ న్యూసమ్ సంతకం చేశారు. దీపావళిని రాష్ట్ర పండుగగా గుర్తించాలని ప్రతిపాదిస్తూ గతంలోనే ఆ దేశ కాంగ్రెస్‌లో ఓ బిల్లును తీసుకొచ్చారు. ఇప్పుడు దానికి ఆమోదం లభించింది. తాజాగా ఈ బిల్లును గవర్నర్ కూడా ఆమోదించడంతో ఇది చట్టంగా మారింది. 2026 జనవరి 1వ తేదీ నుంచి ఇది అమలులోకి రానుంది. దీని ప్రకారం కాలిఫోర్నియా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి రోజు వేతనంతో కూడిన సెలవు లభిస్తుంది. అలాగే పాఠశాలలు, కమ్యూనిటీ కాలేజీలకు కూడా సెలవు ఇవ్వొచ్చు. అయితే కోర్టులకు మాత్రం ఈ సెలవు వర్తించదని నిబంధనలు చెబుతున్నాయి. ఇప్పటికే అమెరికాలోని పెన్సిల్వేనియా, కనెక్టికట్ రాష్ట్రాలు దీపావళిని రాష్ట్ర పండుగగా గుర్తించాయి. ఇప్పుడు ఈ జాబితాలో మూడో రాష్ట్రంగా కాలిఫోర్నియా నిలిచింది. కాగా, అమెరికాలో భారతీయ సంస్కృతికి ఇది గొప్ప గుర్తింపు అని సాంస్కృతిక వైవిధ్యానికి గౌరవం తెలిపే చారిత్రక అడుగు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# హైవేపై 65 కిలోమీటర్ల పొడవున ట్రాఫిక్‌జామ్

**పాట్నా, అక్టోబరు 9:** దేశంలోని అత్యంత రద్దీ జాతీయ రహదారుల్లో ఒకటైన ఢిల్లీకోల్‌కతా హైవే (ఎన్‌హెచ్19)పై ప్రయాణం నరకంగా మారింది. బీహార్‌లో గత నాలుగు రోజులుగా ఏకంగా 65 కిలోమీటర్ల పొడవునా భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వందలాది వాహనాలు రోడ్లపైనే నిలిచిపోవడంతో డ్రైవర్లు, ప్రయాణికులు తిండి, నీళ్ల లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే, బీహార్‌లోని రోహ్‌తాస్ జిల్లాలో గత శుక్రవారం కురిసిన కుండపోత వర్షాల కారణంగా ఈ దుస్థితి తలెత్తింది. జాతీయ రహదారి 19పై ఆరు వరుసల రహదారి నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక మళ్లింపులు, సర్వీస్ రోడ్లు వరద నీటిలో కొట్టుకుపోయాయి. దీంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారి, నీరు నిలిచిపోయింది. వాహనాలు బురదలో కూరుకుపోతుండటంతో ట్రాఫిక్ గంటగంటకు మరింత తీవ్రమవుతోంది. రోహ్‌తాస్ జిల్లాలో మొదలైన ఈ ట్రాఫిక్ జామ్ దాదాపు 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఔరంగాబాద్ వరకు విస్తరించింది. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, వాహనాలు 24 గంటల్లో కేవలం 5 కిలోమీటర్లు కూడా ముందుకు కదలడం లేదు. గత 30 గంటల్లో మేము కేవలం 7 కిలోమీటర్లే ప్రయాణించాం. టోల్, రోడ్ ట్యాక్స్‌లు అన్నీ కడుతున్నా గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్నాం. ఇక్కడ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) సిబ్బందిగానీ, స్థానిక అధికారులుగానీ కనిపించడం లేదని ప్రవీణ్ సింగ్ అనే ట్రక్కు డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా ట్రాఫిక్‌లోనే ఉన్నాం. ఆకలి, దాహంతో అల్లాడుతున్నాం. కొన్ని కిలోమీటర్లు దాటడానికే గంటలు పడుతోందని సంజయ్ సింగ్ అనే మరో డ్రైవర్ వాపోయారు. ఈ ట్రాఫిక్ జామ్ వల్ల పండ్లు, కూరగాయల వంటి త్వరగా పాడైపోయే సరుకులను రవాణా చేస్తున్న డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. అత్యవసర సేవలు అందించే అంబులెన్సులు, పర్యాటక వాహనాలు, పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించాలని



ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ రంజిత్ వర్మను కోరగా, ఆయన కెమెరా ముందు మాట్లాడటానికి నిరాకరించారు. స్థానిక యంత్రాంగం గానీ, నిర్మాణ సంస్థ గానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఎగుమతుల స్థాయికి చేరిన మేడిన్‌ఇండియా 4జిస్టాక్

## ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** టెలికాం రంగంలో భారత్ మరో కీలక మైలురాయిని అందుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన మేడ్‌ఇన్‌ఇండియా 4జీ స్టాక్ ఇప్పుడు ఎగుమతికి సిద్ధంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ప్రకటించారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2025 ప్రారంభ సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు ఇది నిదర్శనమని అన్నారు. గత దశాబ్ద కాలంలో దేశ టెలికాం రంగం అద్భుతమైన పురోగతి సాధించిందని ప్రధాని గుర్తుచేశారు. ఒకప్పుడు 2జీ నెట్‌వర్క్ కోసం ఇబ్బంది పడిన స్థాయి నుంచి నేడు దేశంలోని దాదాపు అన్ని జిల్లాలకు 5జీ సేవలు విస్తరించాయని ఆయన తెలిపారు. ఒకప్పుడు వెనుకబడిన మనం, ఇప్పుడు చాలా దూరం ప్రయాణించాం. నేడు దేశం నలుమూలలా 5జీ అందుబాటులో ఉందని ప్రధాని తెలిపారు. దేశవ్యాప్తంగా లక్ష టవర్ల ఏర్పాటు ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని, భారీ టెలికాం మౌలిక సదుపాయాలను నిర్మించడంలో మన సామర్థ్యాన్ని ఇది రుజువు చేసిందని పేర్కొన్నారు. ఈ కొత్త 4జీ టెక్నాలజీ ద్వారా వేగవంతమైన ఇంటర్నెట్, నమ్మకమైన సేవలు, అంతరాయం లేని కనెక్టివిటీ సాధ్యమవుతాయని, ఇది టెక్నాలజీలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని మోదీ చెప్పారు. 2014 నుంచి దేశంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి ఆరు రెట్లు పెరిగిందని, మొబైల్ ఫోన్ల తయారీ 28 రెట్లు పెరిగిందని ప్రధాని మోదీ గణాంకాలతో వివరించారు. ఇదే సమయంలో మొబైల్ ఎగుమతులు ఏకంగా 127 రెట్లు పెరిగాయని చెప్పడం గమనార్హం. ఈ ఘనత వెనుక స్టార్టప్‌ల ఆవిష్కరణలు, యువత శక్తి ఉన్నాయని ఆయన ప్రశంసించారు. డిజిటల్ ఇన్నోవేషన్ స్క్వేర్, టెలికాం టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ వంటి పథకాలు కొత్త ఆలోచనలకు నిధులు అందించి ప్రోత్సహిస్తున్నాయని పేర్కొన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఆధునిక చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరమని ప్రధాని నొక్కి చెప్పారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఇప్పుడు ఆసియాలోనే అతిపెద్ద డిజిటల్ టెక్నాలజీ ఫోరంగా ఎదిగిందని, ఇది దేశ ప్రతిభకు, ఆవిష్కరణలకు ప్రపంచ వేదికగా నిలుస్తోందని మోదీ అన్నారు.



# వద్దన్నా వినకుండా విహారయాత్రకు వెళ్లిన పంజాబీ గాయకుడు మృతి!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 9:** పంజాబీ గాయకుడు రాజ్‌వీర్ జవాండా (35) బుధవారం మృతి చెందారు. భార్య వద్దన్నా విహారయాత్రకు వెళ్లిన ఆయనకు ఇటీవల ప్రమాదం జరిగింది. దీంతో 11 రోజులుగా వెంటిలేటర్‌పై ఉన్న ఆయన బుధవారం ప్రాణాలు కోల్పోయారు. జవాండా తన మోటార్ సైకిల్‌పై ఇటీవల హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాకు విహారయాత్రకు బయలుదేరారు. సోలన్ జిల్లా సమీపంలో అడ్డుగా వచ్చిన పశువులను ఢీకొట్టడంతో జరిగిన ప్రమాదంలో ఆయన తల, వెన్నెముకకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అక్కడి ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో మొహాలీలోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. దాదాపు 11 రోజులుగా ఆయన వెంటిలేటర్ పైనే ఉన్నారు. ఈ క్రమంలో తాజాగా ఆయన ప్రాణాలు కోల్పోయారు. అయితే విహారయాత్రకు వెళ్లవద్దని జవాండా భార్య ముందుగానే హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఆమె మాటలు జవాండా వినలేదని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. ఇక, గాయకుడి మృతిపై ఆప్ నేత మనీష్ సిసోడియా సహా పలువురు ప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు. జవాండా లుథియానా జాగ్రావ్‌లోని పోనా గ్రామానికి చెందిన వ్యక్తి. ఆయన పంజాబీలో పలు పాటలు పాడారు. పాటలు పాడటమే కాకుండా సుబేదార్ జోగిందర్ సింగ్, 'జింద్ జాన్, మిండో తసీల్‌దర్ని' వంటి చిత్రాల్లోను నటించారు.

# అమెరికాలో కాల్పులు: మరో భారతీయుడు బలి

**పిట్స్‌బర్గ్, అక్టోబరు 9:** అమెరికాలో కాల్పుల మోతకు మరో భారతీయుడు బలయ్యాడు. పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లో మోటెల్ వ్యాపారి రాకేశ్ ఎహగబన్ (51)ను ఓ వ్యక్తి పాయింట్‌బ్లాంక్ రేంజ్‌లో తలపై గన్‌తో కాల్చాడు. ఈ ఘటనలో రాకేశ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. గత శుక్రవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాకేశ్ ఎహగబన్ పిట్స్‌బర్గ్‌లోని రాబిన్సన్ టౌన్‌షిప్‌లో మోటెల్ నడిపిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం తన మోటెల్ బయట గొడవ జరుగుతుండటంతో దాన్ని ఆపేందుకు రాకేశ్ బయటకు వెళ్లాడు. ఎందుకు గొడవ పడుతున్నారని అడగడంతో నిందితుడిని తన దగ్గర ఉన్న గన్‌తో పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చాడు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు మోటెల్‌లోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. రాకేశ్‌పై కాల్పులు జరిపిన వ్యక్తిని స్టాన్లీ యుజెన్ వెస్ట్(37)గా పోలీసులు గుర్తించారు. రాకేశ్ తర్వాతే అక్కడే ఉన్న మరో యువతిపైనా నిందితుడు కాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు.

# సంక్షిప్తంగా..

## ఆడంబరంగా విడాకుల వేడుక



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** సమాజంలో విడాకులు తీసుకోవడం అనేది ఎంతో బాధాకరమైనఅంశంగానే హైందవసాంప్రదాయంలో భావిస్తారు. కానీ, ఓ వ్యక్తి మాత్రం తన విడాకులను ఒక పండగలా జరుపుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. భార్య నుంచి విడాకులు మంజూరు కావడంతో ఏకంగా కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నాడు. ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బీరాదర్ డీకే అనే వ్యక్తికి ఇటీవల తన భార్య నుంచి చట్టపరంగా విడాకులు లభించాయి. ఈ ఆనందాన్ని పంచుకోవడానికి అతను వినూత్నంగా వేడుకలు జరుపుకున్నాడు.

## రష్యాకోసం యుద్ధంలో పనిచేసిన భారత్ వ్యక్తి అరెస్టు



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** భారత సంతతి వ్యక్తి, 22 ఏళ్ల మజోతి సాహిల్ మొహమ్మద్ హుస్సేన్‌ను ఉక్రెయిన్ దళాలు అరెస్టు చేశారు. గుజరాత్ లోని మోర్బీకి చెందిన ఆ వ్యక్తి రష్యా ఆర్మీకి విధులు నిర్వహిస్తున్నట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. అయితే సాహిల్ అరెస్టు విషయంలో భారతీయ అధికారులు ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు. తొలుత చదువు కోసం హుస్సేన్ రష్యాకు వెళ్లాడని, ఆ తర్వాత అతన్ని రష్యా ఆర్మీలో చేర్చుకున్నారని తెలుస్తోంది. ఉక్రెయిన్‌కు చెందిన 63వ మెకనైజ్డ్ బ్రిగేడ్ ఓ వీడియో రిలీజ్ చేశారు. రష్యాలో డ్రగ్ సంబంధిత నేరంలో దొరికిన హుస్సేన్ ఏడేళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్నాడని ఆ బ్రిగేడ్ పేర్కొన్నారు. జైలులో ఉన్న సమయంలో రష్యన్ ఆర్మీలో చేరాలని హుస్సేన్‌తో కాంట్రాక్టు కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా స్పెషల్ మిలిటరీ ఆపరేషన్ కోసం సైనికుల్ని రిక్రూట్ చేస్తున్నది.

## భారత్‌లో అమెరికా రాయబారిగా సెర్జియోగోర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** భారత్‌కు అమెరికా తదుపరి రాయబారిగా డొనాల్డ్ ట్రంప్ అత్యంత సన్నిహితుడు, విశ్వాసపాత్రుడు అయిన సెర్జియో గోర్ (38) నియామకం ఖరారైంది. అమెరికా సెనేట్‌లో జరిగిన ఓటింగ్‌లో ఆయన నియామకానికి ఆమోదముద్ర లభించింది. దీంతో భారత్‌లో అమెరికా రాయబారిగా పనిచేయనున్న అత్యంత పిన్నవయస్కుడిగా సెర్జియో గోర్ రికార్డు సృష్టించనున్నారు. ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్‌కు కూడా ఆయన అత్యంత సన్నిహితుడు. గతంలో ట్రంప్ పరిపాలనలో 4,000కు పైగా కీలక నియామకాలను పర్యవేక్షించిన వైట్ హౌస్ ప్రెసిడెన్షియల్ పర్సనల్ ఆఫీస్ డైరెక్టర్‌గా గోర్ పనిచేశారు. ఆగస్టు 22న తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా గోర్ పేరును ట్రంప్ ప్రతిపాదించారు. "ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న ప్రాంతానికి, నా ఎజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు నేను పూర్తిగా విశ్వసించగల వ్యక్తి అవసరం. సెర్జియో ఒక అద్భుతమైన రాయబారి అవుతారు" అని ట్రంప్ ఆనాడు పేర్కొన్నారు.

## జావేద్ హాబీబ్, అతని ఫ్యామిలీపై 20 కేసులు నమోదు

**లక్నో, అక్టోబరు 9:** దేశవ్యాప్తంగా పేరుగాంచిన ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ జావెద్ హబీబ్, ఆయన కుటుంబ సభ్యులు తీవ్రమైన మోసం ఆరోపణల్లో చిక్కుకున్నారు. కుటుంబంతో కలిసి ఒక గ్యాంగ్‌లా ఏర్పడి ప్రజలను కోట్ల రూపాయల మేర మోసగించారనే ఆరోపణలపై ఉత్తరప్రదేశ్ పోలీసులు వారిపై ఏకంగా 20 కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారం సెలబ్రిటీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ కేసు వివరాలను సంభల్ జిల్లా ఎస్పీ కృష్ణ బిష్ణోయ్ మీడియాకు వెల్లడించారు. జావెద్ హబీబ్, ఆయన భార్య, కుమారుడు కలిసి సుమారు రూ.7 కోట్ల మేర మోసానికి పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 35 మంది బాధితులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేశారని ఆయన పేర్కొన్నారు. 'ఫాలికల్ గ్లోబల్ కంపెనీ' అనే సంస్థ పేరుతో ఈ మోసాలకు పాల్పడినట్లు పోలీసులు తమ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

## రూ60 కోట్లు డిపాజిట్ చేస్తే వెళ్లొచ్చు: శిల్పా దంపతులకు హైకోర్ట్ షాక్



**ముంబయి, అక్టోబరు 9:** బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, ఆమె భర్తకు బాంబే హైకోర్టులో గట్టి షాక్ తగిలింది. ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేశారన్న కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ దంపతులు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరగా, న్యాయస్థానం వారి పిటిషన్‌ను తిరస్కరించింది. ఒకవేళ దేశం విడిచి వెళ్లాలనుకుంటే, ముందుగా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రూ.60 కోట్లను డిపాజిట్ చేయాలని కఠిన షరతు విధించింది. ఈ ఆదేశాలను పాటించిన తర్వాతే వారి విజ్ఞప్తిపై తదుపరి విచారణ జరుగుతుందని స్పష్టం చేసింది. శిల్పాశెట్టి దంపతులపై రూ.60 కోట్ల ఆర్థిక మోసం కేసు విచారణలో ఉంది. ఈ కేసు నేపథ్యంలో ముంబయి పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) వీరికి వ్యతిరేకంగా లుకౌట్ సర్క్యులర్ (ఎల్‌ఓసీ) జారీ చేసింది.

# జుబిన్‌గార్గ్ కజిన్ సందీపన్‌గార్గ్ అరెస్ట్

**గువాహతి, అక్టోబరు 9:** అసోంకు చెందిన ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ మృతి కేసులో ఆయన కజిన్, అసోం పోలీస్ సర్వీస్ అధికారి సందీపన్ గార్గ్‌ను అరెస్టు చేశారు. జుబీన్ గార్గ్ ఇటీవల సింగపూర్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందగా, ఆయన మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జుబీన్ గార్గ్ మృతి చెందిన సమయంలో సందీపన్ ఆయనతోనే ఉన్నారు. ఈ మృతిపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్ వరుస విచారణలు జరిపిన అనంతరం సందీపన్‌ను అదుపులోకి తీసుకుంది. జుబీన్ గార్గ్ ఇద్దరు వ్యక్తిగత సిబ్బంది బ్యాంకు ఖాతాలను అధికారులు పరిశీలించగా, వారి ఖాతాల్లో దాదాపు రూ. 1 కోటి లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. గార్గ్ మరణంలో వారి ప్రమేయం ఉందా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. నార్త్ ఈస్ట్ ఇండియా ఫెస్ట్ కోసం జుబీన్ గత నెలలో సింగపూర్ వెళ్లారు. సెప్టెంబర్ 19న యాట్ పార్టీలో భాగంగా ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోయాడు.

# పురుషులకంటే మహిళల్లోనే డిప్రెషన్ ఎక్కువ!

**మెల్‌బోర్న్, అక్టోబరు 9:** ఆరోగ్యపరంగా వైద్యపరిభాషలో మనం పిలుచుకునే కుంగుబాటు అంటే డిప్రెషన్ రుగ్మతలు పురుషులతో పోలిస్తే మహిళల్లోనే ఎక్కువ కనిపిస్తున్నదని ఎందుకు డిప్రెషన్ ఎక్కువగా కనిపిస్తుందనే ప్రశ్నలకు కూడా శాస్త్రవేత్తలు కీలక సమాధానం కనుగొన్నారు. దీని వెనుక బలమైన జన్యుపరమైన కారణాలు ఉన్నాయని ఆస్ట్రేలియా పరిశోధకులు తమ తాజా అధ్యయనంలో తేల్చారు. ఈ ఆవిష్కరణ భవిష్యత్తులో డిప్రెషన్ చికిత్స విధానంలో విప్లవాత్మక మార్పులకు దారితీయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. క్యూఐఎంఆర్ బెర్గోఫర్ మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శాస్త్రవేత్తలు ప్రపంచంలోనే అతిపెద్ద అధ్యయనాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా లక్షలాది మంది డీఎన్ఏను విశ్లేషించారు. పురుషులతో పోలిస్తే మహిళల డీఎన్ఏలో డిప్రెషన్‌కు కారణమయ్యే జన్యుపరమైన లోపాలుదాదాపు రెట్టింపు సంఖ్యలో ఉన్నాయని ఈ బృంద ం గుర్తించింది. ఈ పరిశోధన వివరాలను సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బ్రిటనీ మిచెల్ వెల్లడించారు. సాధారణంగా మహిళలు తమ జీవితకాలంలో పురుషుల కన్నా రెండు రెట్లు ఎక్కువగా డిప్రెషన్‌కు గురవుతారని మాకు తెలుసు. అయితే దీనికి గల కచ్చితమైన కారణాలపై ఇప్పటివరకు స్పష్టత లేదు. మా అధ్యయనంలో స్త్రీ, పురుషులిద్దరిలో డిప్రెషన్‌కు కారణమయ్యే సుమారు 7,000 జన్యు మార్పులను గుర్తించాం. వీటికి అదనంగా, కేవలం మహిళల్లో మాత్రమే డిప్రెషన్‌కు దారితీసే మరో 6,000 జన్యు మార్పులను కనుగొన్నామని ఆమె తెలిపారు. మరో పరిశోధకురాలు డాక్టర్ జోడి థామస్ మాట్లాడుతూ, మహిళల్లో డిప్రెషన్ లక్షణాలు భిన్నంగా ఉండటానికి కూడా ఈ జన్యువులే కారణమని వివరించారు. మహిళల్లో డిప్రెషన్‌కు సంబంధించిన జన్యువులు, వారి శరీరంలోని జీవక్రియలకు (బరువు పెరగడం లేదా తగ్గడం, నీరసం వంటివి) సంబంధించిన జన్యువులతో ముడిపడి ఉన్నట్టు మేము గమనించాం. అందుకే డిప్రెషన్‌తో బాధపడే మహిళల్లో ఇలాంటి శారీరక లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయని ఆమె పేర్కొన్నారు.

ఈ పరిశోధన ఫలితాలు 'నేచర్ కమ్యూనికేషన్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

స్త్రీ, పురుషుల్లో డిప్రెషన్‌కు గల జన్యుపరమైన తేడాలను అర్థం చేసుకోవడం ద్వారా, ఒక్కొక్కరికీ సరిపోయే ప్రత్యేకమైన చికిత్సలను అందించేందుకు ఈ అధ్యయనం మార్గం సుగమం చేస్తుందని పరిశోధకులు ఆశాభావం వ్యక్తం చేశారు.




ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఆర్.పుష్పకు వినతిపత్రం అందజేస్తున్న ఎఐవైఎఫ్ బృందం

# ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

## ఎఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** వైద్య శాఖ నిబంధనలు ఉల్లంగిస్తున్న ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లలో రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు నిర్వహించాలని,క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు ప్రకారం ఏ వ్యాధి నిర్ధారణ పరీక్షకు ఎంత డబ్బు తీసుకోవాలో పెద్ద అక్షరాలతో డిస్ ప్లే బోర్డులో ప్రదర్శించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం కోఠి లోని రాష్ట్ర ప్రజా ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ అడిషనల్ డైరెక్టర్ ఆర్. పుష్పకు అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)బృందం కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాల కృష్ణ, కాంపల్లి కళ్యాణ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. డయాగ్నొస్టిక్ సెంటర్లు డిస్ ప్లే బోర్డ్ లలో వ్యాధి నిర్ధారణ పరీక్షల రేట్లను పొందుపరిచేలా ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేయాలని, లేకుంటే ఏఐవైఎఫ్, సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డయాగ్నొస్టిక్ సెంటర్ల ముందు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాలకృష్ణ, కాంపల్లి కళ్యాణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



బుధవారం సునీత రావు అధ్యక్షతన గాంధీభవన్‌లో జరిగిన మహిళకార్యవర్గ సమావేశం

# ఓట్ చోరీతో మూడోసారి ప్రధాని అయిన మోడీ

## సంతకాల సేకరణ చేసిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు

**హైదరాబాద్, అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** దేశంలో ఓట్‌చోరీ చేసి మూడోసారి మోడీ ప్రధాని అయ్యారని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆరోపించారు. ఆమె అధ్యక్షతన బుధవారం మహిళ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. రాహుల్‌గాంధీ ఓట్ చోర్ విషయంలో అన్ని రకాలుగా ఆధారా లతో బయటపెట్టడంతో మోడీ, బిజెపి బెంబేలెత్తిందని అన్నారు.మోడీ మూడోసారి ప్రధాన మంత్రి అయ్యేందుకు ఎన్నికల కమిషన్‌ను వాడుకున్నారని ఆరోపించారు. అన్ని రకాలుగా ఆధారాలతో రాహుల్ గాంధీ ఎన్నికల అక్రమాలను, ఓట్ చోర్ లను చూపించినా కూడా ఎన్ని కల కమిషన్ ఏ మాత్రం స్పందించలేదని విమ ర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా మహిళా కాం గ్రెస్ పెద్ద ఎత్తున సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి రాహుల్‌గాంధీ న్యాయపోరాటానికి మద్ద తుగా నిలవాలని సునీతరావు అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్లు,జనరల్ సెక్రెటరీలు, సెక్రటరీలు, కాన్సిట్యువెన్సీ, బ్లాక్, మండల్, బూత్, టౌన్ స్థాయి నాయకులు భారీగా పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు పెరుగుతున్న ధరఖాస్తులు

**హైదరాబాద్,అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ తెలంగాణలో కొత్త మద్యం షాపులకు పిలిచిన దరఖాస్తుల ఆహ్వానంలో భాగంగా ఈ నెల 7వ తేదీ నాటికి 1581 దర ఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు తెలి పారు.మద్యం షాపులకు దరఖాస్తులు రోజు రోజు పెరుగుతూ వస్తున్నాయని,గత రెండేళ్ల క్రితం పిలిచిన మద్యం షాపులకు దరఖాస్తులకు కంటే ఈ సారి మద్యం షాపుల కోసం దరఖాస్తులు ఎక్కువ వచ్చే అవకాశాలు ఉన్నాయని ఎక్సైజ్‌శాఖ అధికారులు అంచనాలు వేస్తున్నారు. తెలంగాణలోని 2620 మద్యం దుకాణాలకు 1581 దదఖాస్తులు ఈ నెల 7 వరకు వచ్చాయి. బుధ వారం దరఖాస్తుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు.ఓపెన్ క్యాటగిరిలో 1834 మద్యం దుకాణాలకు 992 దరఖాస్తులు,గౌడ్‌లకు కేటా యించిన 393 దుకాణాలకు 223 దరఖాస్తులు ఎస్సీలకు కేటాయించిన 262 మద్యం దుకాణాలకు 55,ఎస్టీలకు కేటాయించిన 131 షాపులకు 13 మొత్తంగా 2620 మద్యం షాపులకు 1581 దరఖాస్తులు రాగా చివరి మూడు రోజులు భారీగా దరఖాస్తులు వచ్చె అవకాశాలు ఉండడంతో తగిన ఏర్పాట్లను చేస్తున్నారు. అబ్కారీ భవన్‌లో హైదరాబాద్, సికింద్రాబాద్ దరఖాస్తులు వేయడానికి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా,అనుమానాలను నివృత్తి చేయడానికి హెల్ప్‌డెస్కులు కూడా ఏర్పాటు చేశారు.

# 20 కేజీల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్,అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** నాలుగు బ్యాగుల్లో గంజాయిని నింపుకొని, ఒడిశా నుంచి హైదరాబాద్‌కు వచ్చే వోల్వో బస్సులో లోని లగేజ్ బాక్స్‌లోను పెట్టి దర్జాగా లోపల ఏసి బస్సులో కూర్చొని హైదరాబాద్‌కు వస్తున్న ఒడిశాకు చెందిన నాభి నాయక్ అలియాస్ హరికి సంబంధించిన 20.600 కేజీల గంజాయిని రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ టీం పట్టుకున్నారు. గతంలో భారీగా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ హైదరాబాద్ రాయదుర్గం ప్రాంతంలో ఎస్ఓటి పోలీసులకు పట్టుబడిన నాభిన్ నాయక్ అలియాస్ హరి ఒరిస్సా నుంచి నాలుగు బస్తాల్లో 20 కేజీలకు పైగా గంజాయిని తీసుకువస్తూ ఉన్నాడనే సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రంగారెడ్డి జిల్లాకు చెందిన ఏఈఎస్ జీవన్ కిరణ్ సిఐలు సుభాష్ చందర్ ఇతర సిబ్బందిని కలిసి రామోజీ ఫిలిం సిటీ వద్ద బస్సును నిలిపి తనిఖీలు నిర్వహించి అందులో ఉన్నటువంటి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.గంజాయిని తూకం వేయగా 20.600 కేజీలుగా ఉన్నట్లు గుర్తించారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.11 లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు.గంజాయిని పట్టుకున్న టీంలో ఏఈఎస్ జీవన్ కిరణ్, సిఐలు సుభాష్ చందర్ బాలరాజు, ఎస్ఐలు వెంకట్,రవి,అఖిల్‌తో పాటు ఎక్సైజ్‌శాఖ సిబ్బంది ఉన్నారు.

# సానుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నాం: ఎంపి మల్లురవి

**హైదరాబాద్,అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** స్థానిక సంస్థల ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్‌తో నామినేషన్ల ప్రక్రియ గురువారం నుంచి మొదలవుతోందని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి అన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వానికి సానుకూలంగా తీర్పు ఇస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం కుల గణన మొదలుకొని జీవో వరకు అన్ని రకాలుగా సాంకేతికంగా, న్యాయ,రాజ్యాంగ పరంగా అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కోర్టు ప్రభుత్వ విధానాలను పరిగణలోకి తీసుకున్నట్టుగా అనిపిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార తేదీలపై స్టేఇవ్వకపోవడం తెలంగాణ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గొప్ప విజయమన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతంరిజర్వేషన్లు కల్పించాలని రేవంత్ రెడ్డికి సూచించినందుకు రాహుల్ గాంధీజీని ప్రత్యేకంగా అభినందించాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియలో హైకోర్టు జోక్యం చేసుకోదని నేను ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు.

# మాదిగలకు 18% రిజర్వేషన్ కల్పించాలి

## మహేశ్, అడ్లూరిలకు ఎఐసిసి కార్యదర్శి సంపత్ వినతి

**హైదరాబాద్, అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిగలకు 18శాతం రిజర్వేషన్ కల్పించాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ అందజేశారు. బుధవారం మహేష్ కుమార్ గౌడ్ ఇంటికి వెళ్ళి వినతి పత్రం ఇచ్చారు. మహేష్ కుమార్ ఇంట్లో ఉన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కూడా వినతి పత్రం ఇచ్చి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిగలకు 18 శాతం రిజర్వేషన్ అమలు చేసి దానికి అనుగుణంగా సీట్లను కేటాయించాలని ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ సం పత్ కుమార్ కోరారు.

ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్‌తో పాటు విద్యాశాఖ కమిషన్ సభ్యులు చారుకొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు కొనుగోలుకు ఇక విద్యుత్ జెన్కోలకు రుణాలు

> నిబంధనలు సడలింపునకు చర్యలు
>
> 10 నుండి 15 శాతం దిగుమతుల పెంపు
>
> పవర్ ఫైనాన్స్ సంస్థపై విద్యుత్ మంత్రిత్వ శాఖ ఒత్తిడి

**హైదరాబాద్, అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** విద్యుత్ ఉత్పత్తి అవసరమైన బొగ్గు కొనుగోలు, దిగుమతులకు సంబంధించి రుణ సౌకర్యం కల్పించాలని కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. జనరేటర్లైన జెన్కోలకు నిర్దిష్ట బొగ్గు రుణాలు అందించడం ఇదే మొదటిసారి. దిగుమతి చేసుకున్న బొగ్గు కోసం విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు వర్కింగ్ క్యాపిటల్ రుణాలను అందించడానికి డిస్పెన్సేషన్‌తో కూడిన మార్గదర్శకాలను విద్యుత్ మంత్రిత్వ శాఖ రూపొందిస్తోంది. దీంతో త్వరలో బొగ్గు దిగుమతులకు విద్యుత్ జెన్కోలకు సులభమైన రుణాలు లభించనున్నాయి. ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ రిటైలర్ల నుండి చెల్లింపులు అందకపోవడంతో దిగుమతి చేసుకున్న బొగ్గును కొనుగోలు చేయడానికి తమ వద్ద డబ్బు లేదని వివిధ రాష్ట్రాలకు చెందిన జెన్కోలతో పాటు, ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు కేంద్రానికి ఇప్పటికే తెలిపాయి. విద్యుత్ సంస్థలకు రుణాలు ఇవ్వడానికి, ముఖ్యంగా బ్లెండింగ్ ప్రయోజనాల కోసం దిగుమతి చేసుకున్న బొగ్గును కొనుగోలు చేయడానికి, దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత ప్లాంట్లను నడపడానికి వీలుగా అవసరమైన నిబంధనలను సడలించాలని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌పై కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వత్తిడి తెస్తోంది.

విద్యుత్ డెవలపర్లు బొగ్గును దిగుమతి చేసుకోవడానికి ఆసక్తిగా ఉండడంతో పాటు, అందుకు అవసరమైన నిధులు సమకూర్చడానికి ప్రభుత్వం నుండి ఫైనాన్సింగ్ విధానాన్ని కోరుతుండడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే విద్యుత్ ప్లాంట్లకు పంపిణీ సంస్థలు చెల్లించాల్సిన బకాయిలు మొత్తం 1.03 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇక విద్యుత్ ప్లాంట్లలో దాదాపు 20 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు మాత్రమే ఉండగా, ఇవి దాదాపు ఎనిమిది రోజుల పాటు ఉంటాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు బొగ్గు అవసరం తప్పనిసరి అయ్యింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని బొగ్గు నిల్వలను నిర్మించడానికి మరియు అధిక డిమాండ్ మధ్య ప్రాజెక్టులను కొనసాగించడానికి, విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు బొగ్గు దిగుమతుల కోసం అవసరమైన రుణాలను మంజూరు చేసేందుకు రుణదాతల ద్వారా కేంద్రం సులభతరం చేస్తుంది. ప్రధానంగా విద్యుత్ సంక్షోభాన్ని నివారించడానికి వర్షాకాలం ముందు నిల్వలను నిర్మించడానికి బొగ్గును దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వం ఉత్పత్తి సం స్థలపై ఆధారపడుతోంది. అన్ని ఉత్పత్తి ప్రాజె క్టులు వాటి అవసరంలో 10 శాతం దిగుమతి చేసుకోవాలి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉత్పత్తి సంస్థలు 22 మిలియన్ టన్నుల బొగ్గు దిగుమతులు చేసుకుంటాయి. అలాగే ప్రైవేట్ కంపెనీలు మరో 16 మిలియన్ టన్నులు తీసుకువస్తాయి. విద్యుత్ మంత్రిత్వ శాఖ బుధవారం ఇచ్చిన ఆదేశాల్లో బొగ్గును దిగుమతి చేసుకోని ప్లాంట్లకు వాటి లక్ష్యాలను ప్రస్తుత 10 శాతం నుండి 15 శాతానికి పెంచుతామని తెలిపింది.

# ఎన్నికలు జరుగుతాయి: గుజ్జ కృష్ణ



బుధవారం వివరాలు వెల్లడిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ

**హైదరాబాద్ అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు 42 శాతం రిజర్వేషన్ల కేసులో 30 కి పైగా బీసీ సంఘాలు బుధవారం తెలంగాణ హైకోర్టులో వేసిన ఇంప్లీజ్ రిట్ పిటిషన్‌లను కోర్టు బుధవారం స్వీకరించింది. రాష్ట్రంలో పంచాయితీరాజ్ ఎన్నికలను యధావిధిగా కొనసాగుతాయని, ఎన్నికల నిలుపుదలకు కొందరు జీవో 92ను స్టే చేయాలని కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం తోసిపుచ్చింది. పంచాయితీరాజ్ ఎన్నికలపై వేసిన రిట్‌పిటిషన్‌లపై వాదలను విన్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సింగ్, జస్టిస్ మోయినుద్దీన్ ద్విసభ్య ధర్మాసనం కోర్టులో ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ సుదీర్ఘమైన వాదనలను వినిపించారు. ప్రధానంగా బీసీల ఆర్థిక, సామాజిక స్థితిగతులపైన రాజకీయ స్థితిగతులపై సమగ్ర సర్వే జరిపిన తర్వాతనే డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జీవో 9 ప్రభుత్వం జారీ చేయడం జరిగిందని, ఇందుకు చట్టబద్ధత చేకూరిందని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇంప్లీడ్ పిటిషన్‌లు వేసిన కోర్టుకు హాజరైన బీసీలకు 42శాతం రిజర్వేషన్ కావాలని ప్రస్తావించారు. ప్రభుత్వ తరఫున వాదనలను వినిపించిన సింఘ్వీ రాజ్యాంగంలో ఎక్కడా సీలింగ్ 50శాతం లేదని, కేవలం సుప్రీంకోర్టు తీర్పులు తప్ప ఎలాంటి అడ్డంకి ప్రభుత్వానికి ఉండదనానరు. ఈ కేసులో గురువారం మిగతా వాదనలు వినిపిస్తామని, అడ్వకేట్ జనరల్ తరఫున కోర్టుకు వివరించారు. దీంతో బీసీ రిజర్వేషన్‌లకు 42శాతం రిజర్వేషన్‌లతో కూడి నోటీఫిషన్ వచ్చే అవకాశం బలంగా ఉంది.

# ఖర్గేతో వి.హనుమంతరావు భేటీ



**హైదరాబాద్ అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** బెంగళూరులో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో బుధవారం మాజీ ఎంపి హనమంతు రావు ,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు.జూబిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని దిశానిర్ధేశం చేశారు.

# సంక్షేమ గురుకులాలకు తాళాలు వేసే దుస్థితి దుర్మార్గం: కెటిఆర్

9(జర్నలిస్ట్‌ఫైల్): హైదరాబాద్, **అక్టోబరు** యావత్ దేశానికే తలమానికంగా నిలిచిన తెలంగాణ సంక్షేమ గురుకులాలకు అద్దె బకాయిలు పేరుకుపోయి, చివరికి భవనాలకు తాళాలు వేసే దుస్థితి రావడం అత్యంత దుర్మార్గమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రంగా విమర్శించారు. గురుకులాల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థత, చేతకానితనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ మేరకు కెటిఆర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యాశాఖను తన వద్దే పెట్టుకున్న ముఖ్యమంత్రి, గురుకుల భవనాలకు ఏకంగా ఏడాది కాలం నుంచి అద్దె బకాయిలు చెల్లించకపోవడాన్ని కెటిఆర్ తప్పుబట్టారు. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఈ అత్యుత్తమ వ్యవస్థను కుప్పకూల్చి, కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేయాలన్న కుట్రలో భాగంగానే సిఎం రేవంత్ రెడ్డి ఇదంతా చేస్తున్నట్టు అనుమానం కలుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఓవైపు ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవితవ్యాన్ని అంధకారంలోకి నెడుతున్న ముఖ్యమంత్రి, సంక్షేమ గురుకులాలను కూడా సమాధి చేసే పన్నాగం చేస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల తోపాటు అగ్రవర్ణ పేదలకు కార్పోరేట్ స్థాయి విద్యనందించిన రెసిడెన్షియల్ వ్యవస్థను బలిపెడితే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఈ విషయం గుర్తుపెట్టుకుంటే మంచిదని ఘాటుగా వ్యాఖ్యానించారు. రెండేళ్లు నిండకుండానే రెండున్నర లక్షల కోట్ల అప్పులు తెచ్చిన రేవంత్ రెడ్డి, కనీసం గురుకులాల అద్దె కిరాయి కూడా కట్టకుండా, ఆ సొమ్ముతో ఎవరి జేబులు నింపుతున్నాడో తక్షణమే లెక్కలు చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. వెంటనే కాంగ్రెస్ సర్కారు రాష్ట్రంలోని అన్ని గురుకుల భవనాల అద్దె బకాయిలను విడుదల చేసి, విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఒకవేళ గురుకులాలకు తాళాలు వేసే దుస్థితే వస్తే, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారుపై సమ రశంఖం పూరిస్తామని హెచ్చ రించారు. చిన్నారుల భవితవ్యంతో చెలగాట మాడుతున్న రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలోనే గుణపాఠం చెబుతామని కెటిఆర్ స్పష్టం చేశారు.

## అగ్రికల్చర్ కోర్సుల ప్రవేశాలకు

# నేడు వాక్ ఇన్ కౌన్సెలింగ్

**హైదరాబాద్, అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు, తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాలకు ఈ నెల 9న ఉదయం 10 గంటలకు వాక్ ఇన్ కౌన్సిలింగ్ ను నిర్వహిస్తున్నట్లు అగ్రికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ విద్యాసాగర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఎన్ఆర్ఐ కోటా బీఎస్సీ ఆనర్స్,అగ్రికల్చర్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ, బీటెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, బీఎస్సీ ఆనర్స్, కమ్యూనిటీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి వాక్ ఇన్ కౌన్సిలింగ్ జరగనుందన్నారు. ఈ రెండు కౌన్సిలింగ్‌లు రాజేంద్ర నగర్‌లోని విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగ కేంద్రంలో నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధృవపత్రాలు, వెబ్ సైట్‌లో పేర్కొన్న రుసుముతో కౌన్సి లింగ్ కు హాజరుకావాలని సూచించారు.

# పత్తి కొనుగోళ్లకు మార్గదర్శకాలు

**హైదరాబాద్, అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** రాష్ట్రంలో పత్తి అమ్మకాలు ప్రారంభమైన నేపథ్యంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రైతులకు మార్గదర్శకాలను జారీ చేసింది. ఈసారి పత్తి కొనుగోలుకు సంబంధించి నియమాలను కఠినతరం చేసింది.పత్తిలో తేమ 12 కన్నా ఎక్కువ శాతం ఉంటే కొనుగోళ్లకు అనుమతించబోమని తెలిపింది. ఇదే సమయంలో తేమ శాతం 8 శాతం కన్నా తక్కువ ఉంటే ప్రోత్సాహకాలు అందిస్తామని స్పష్టం చేసింది. అదే తేమ శాతం 8 నుండి 12 మధ్య ఉంటే ధర నిష్పత్తి ప్రకారం తగ్గుతుందని తెలిపింది. కనుక రైతులు పత్తి అమ్మే ముందు తగు జాగ్రత్తలు తీసుకుని సీసీఐ నియమాలు పాటించలని తెలిపింది. పోయిన సంవత్సరం ఇలానే తేమ శాతం అంశంలో మధ్యలో మార్పులు చేయడం వల్ల చాలా రాష్ట్రాల్లో ఈ అంశం వివాదాస్పదం అయ్యింది. అందుకే ఈ సంవత్సరం పత్తి అమ్మకాలు ప్రారంభం కావడానికి నెల రోజుల ముందే మార్గదర్శాలు జారీ చేసింది. అలానే ఈ సంవత్సరం పత్తి ధరకు సంబంధించి కూడా సీసీఐ వెల్లడించింది. పొడవాటి దూదికి క్వింటాలుకు రూ.8,110ను ధరగా నిర్ణయించారు. అలానే మధ్యస్థ దూదికి రూ.7,710గా సీసీఐ మద్దతు ధర ప్రకటించింది.

# నిమ్స్‌లో చికిత్స తీసుకున్న వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహా

**హైదరాబాద్,అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** చిన్న చిన్న పదవుల్లో ఉన్న వారు కూడా చికిత్స కోసం కార్పొరేట్ హాస్పిటల్స్‌కువెళ్తున్న వేళ సాక్షాతు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా వ్యవహరించిన తీరు వీఐపీలకు ఆదర్శంగా నిలిచింది. ఆరోగ్యశాఖ మంత్రి జ్వరంతో బాధపడుతూ మంగళవారం నిమ్స్ అడ్మిట్ అయ్యారు. నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప నేతృత్వంలోని డాకర్ల బృందం ఆయనకు చికిత్స అందించింది. పూర్తిగా కోలుకోవడంతో బుధవారం ఆయనను నిమ్స్ వైద్యులు డిశ్చార్జ్ చేశారు. ఈ విధంగా ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు మంత్రి భరోసా కల్పించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో చక్కని వైద్యం అందుతుందని.. సేవలను సద్వినియోగం చేసుకునాలనే సందేశమిచ్చారని వైద్యులు పేర్కొంటున్నారు.

# వ్యవసాయ రంగం బలోపేతానికి రైతు కమిషన్ ఫోకస్: చైర్మన్ కోదండరెడ్డి

9(జర్నలిస్ట్‌ఫైల్): హైదరాబాద్,అక్టోబరు రాష్ట్రంలో గత 10 ఏళ్లలో గాడి తప్పిన వ్యవసాయ రంగాన్ని సిఎం రేవంత్‌రెడ్డి సరైన దారిలోకి తీసుకొస్తున్నారని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ రంగం బలోపేతం చేయడానికి కమిషన్ అన్ని అంశాలపై ఫోకస్ పెట్టిందన్నారు. బుధవారం కమిషన్ కార్యాలయంలో వ్యవసాయ,ఉద్యానవన, ఫారెస్ట్, నాబార్డు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశం నిర్వహించారు. రైతులు కోతుల బెడదతో ఎదుర్కొంటున్న సమస్యలు,నివారణ చర్యలు,సోలార్ ఫెన్సింగ్‌తో పాటు సాయిల్ టెస్ట్ ఆవశ్యకతపై సుదీర్ఘంగా చర్చించినట్టు వివరించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ కోతుల బెడద,నివారణ కోసం చర్యలు చేపట్టాలని, అడవుల్లో కోతులకు సరైన ఆహారం దొరకడం లేదని,ఫలితంగా కోతులు గ్రామాల్లోకి,పంట పొలాలపైకి వస్తున్నట్లు పేర్కొన్నారు. కోతుల బెడదపోతే రాష్ట్రంలో కూరగాయలు, పండ్ల తోటల సాగు విస్తీర్ణం పెరుగుతోందన్నారు. పంట పొలాల చుట్టూ సోలార్ ఫెన్సింగ్ చేయాలంటే రైతులపై ఆర్థిక భారం పడుతుందని, అలా కాకుండా ఇతర నివారణ చర్యలపై ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో యూరియా వినియోగం విపరీతంగా పెరిగిందని, భూ పరీక్షలు చేసిన తర్వాతనే పంటలు సాగుచేసేలా చర్చలు చేపట్టాలని ఆదేశించారు. అధిక మోతాదుల్లో యూరియా వాడకంతో గాలి, నీరు, వాతావరణం కలుషితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు రూపొందించిన సాయిల్ టెస్టింగ్ కిట్ డెమోను ఈ సమావేశంలో ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు ప్రదర్శించారు. ఐఐఆర్ఆర్ రూపొందించిన సాయిల్ టెస్ట్ కిట్ ను రైతు కమిషన్ కొనుగోలు చేసి.. వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి గోపికి అందజేసింది. భూ సార పరిక్షా పరికరాలు రైతులకు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలోనే వ్యవసాయ రంగానికి లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భవిష్యత్ లో వ్యవసాయ రంగంలో రావాల్సిన మార్పులు, అనుసరించాల్సిన విధానాలపై అధికారులతో చర్చించామన్నారు. వ్యవసాయ రంగానికి కేంద్రం నుండి వచ్చే నిధులు, నాబార్డు నిధుల వినియోగం సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో రైతు కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవానీరెడ్డి, గడుగు గంగాధర్, చెవిటి వెంకన్నయాదవ్, రాములు నాయక్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి, హార్టికల్చర్ డైరెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ రాజీరెడ్డి, అటవీ శాఖ పీసీసీఎఫ్ ఎలుసింగ్ మేరు, నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్, ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు బ్రజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో నిలిచిన ఉత్పత్తి

> విజయదశమి నాడే పునఃప్రారంభం
>
> మరోసారి సాంకేతిక సమస్యలు

**హైదరాబాద్, అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):** శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. విద్యుత్ కేంద్రంలోని నాలుగో యూనిట్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో కరెంటు ఉత్పత్తి నిలిచిపోయింది. పునరుద్ధరించేందుకు కొంత సమయం పడుతుందని జెన్‌కో ఇంజనీర్లు భావిస్తున్నారు. కాగా 2020 ఆగస్టు 20న షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించి నాలుగో యూనిట్ అగ్నిప్రమాదానికి గురికాగా,ఆ దుర్ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. తదుపరి ఢిల్లీకి చెందిన వాయిత్ ఇంజనీరింగ్ కంపెనీ ఈ యూనిట్ మరమ్మతు పనులు చేపట్టింది. 2021 సెప్టెంబరులో పనులు ప్రారంభించి 2023 జూలై నాటికి పూర్తి చేసి జెన్‌కోకు అప్పగించింది. ఆ నెల 17న నాలుగో యూనిట్‌ను ప్రారంభించి గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. అయితే మళ్లీ 2023 ఆగస్టు 17న స్టేటార్ వైండింగ్ బార్స్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మరోసారి మంటలు చెలరేగి యూనిట్ కాలిపోయింది. గత సంవత్సరం మరోసారి మరమ్మతు పనులు ప్రారంభించారు. ఇందుకు చైనా నుంచి స్టేటార్ బార్స్‌ను రప్పించి బిగించారు. ఏడాది పాటు మరమ్మతు పనులు కొనసాగగా, ఈ నెల 2న విజయదశమి రోజున రాత్రి పూజలు నిర్వహించి ప్రారంభించారు. పది గంటలు తిరగకుండానే సాంకేతిక సమస్యలతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. స్టేటార్ మొరాయించడంతో సమస్య మొదటికొచ్చిందని ఇంజనీర్లు అంటున్నారు. సాంకేతిక సమస్యలు, ప్రమాదాలను ముందుగా గుర్తించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సెన్సార్లు కూడా పనిచేయడంలేదని తెలుస్తోంది. తరచూ సాంకేతిక సమస్యలతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడం, అందుకు గల కారణాలు, లోపాలు, వాటిని అధిగమించాల్సిన చర్యలు తదితర వాటిపై తదుపరి కార్యాచరణపై మూడు రోజుల్లో నివేదిక ఇవ్వనున్నట్లు తెలియవచ్చింది.

# గవాయ్‌పై దాడిని కేంద్రం సీరియస్‌గా తీసుకోవాలి

## మందకృష్ణ మాదిగ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ

**హైదరాబాద్(కంటోన్మెంట్),అక్టోబరు 9 :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై జరిగిన దాడిని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఈ దాడి విషయమై పోలీసు శాఖ సుమోటోగా కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీఎస్‌తో పాటు బడుగు బలహీన వర్గాల సంఘాలు పది రోజుల పాటు జిల్లా, మండల కేంద్రాల్లో వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపుని చ్చారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో కమిటీ ఏర్పాటు చేసి దాడి చేసిన వ్యక్తి వెనుక ఎవరైనా ఉన్నారా అనే కోణంలో లోతైన పరిశీలన జరపాలన్నారు. గవాయ్‌పై జరిగిన దాడి దేశంలో ఉండే దళితులందరిపై జరిగిన దాడిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. సుప్రీం కోర్టులో ఉండే న్యాయమూర్తులు ఏకతాటిపై నిలబడి ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాని మోడీ దాడి ఘటనపై వెంటనే స్పందించి సీజేతో మాట్లాడా రని, దాడి జరగడంపై లోతైన దర్యాప్తు జర గాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీవీ నరసింహా మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కంటోన్మెంట్ ఇన్చార్జి ఇటిక శ్రీకిషన్ మాదిగ, హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజిత్ వాల్మీకి, జిల్లా అధికార ప్రతినిధి దప్పు మల్లికార్జున్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివ మాదిగ, దుప్పల అనిల్ దావు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



# లయనిజం అంటే సేవ

- జిల్లా గవర్నర్ వివిపిఎస్ ఆంజనేయులు

**మైలవరం, అక్టోబర్9(జర్నలిస్ట్‌ఫైల్):**

లయ నిజం అంటే సేవ అని, ప్రపంచవ్యాప్తంగా లయ నిజం ఉందని లయన్ జిల్లా గవర్నర్ వివిపి ఎస్ ఆంజనేయులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో బుధవారం సేవా యజ్ఞం కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటటం, అన్నదాన కార్యక్రమం, ఐస్క్రీనింగ్ క్యాంపు, నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆంజనేయులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి నుండి మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవం వరకు సేవా యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్మినెంట్ ప్రాజెక్టులు ఉచితకుట్టు మిషన్ కేంద్రం, హిందూ స్మశాన వాటిక, ఎల్వి ప్రసాద్ ఉచిత కంటి శిబిరాన్ని సందర్శించారు. ఫాస్ట్ జిల్లా గవర్నర్ అన్నపరెడ్డి కోటిరెడ్డి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. నూతనంగా ఇద్దరు లైన్స్ సభ్యత్వం తీసుకున్నారు. చైల్డ్ ఐ కేర్ క్యాంపు జిల్లా కోఆర్డినేటర్ వై శ్రీనివాసరావు ఉచితంగా 250 మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫస్ట్ వైస్ గవర్నర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రసాద్, సెకండ్ వైస్ గవర్నర్ చెన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జీఎస్టీ కోఆర్డినేటర్ కంచర్ల ముత్య ప్రసాద్, జెడ్ సి తిరుమల శెట్టి శ్రీధర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాస్తి వెంకటేశ్వరరావు, గ్యాట్ వైస్ చైర్ పర్సన్ వై గాంధీ, జిఎంటి కోఆర్డినేటర్ ఎస్సీ శ్రీనివాసరావు, మార్కెటింగ్ చైర్ పర్సన్ కే ఎన్ ఆర్ కే ప్రసాద్, ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ సుదీర్ పాల్ రెడ్డి, క్యాబినెట్ మెంబర్ సిహెచ్ బాలగోపాల్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం పిఎస్టీలు చనుమోలు నాగభూషణం, శీలం రామిరెడ్డి, చలువాది హరీష్ కుమార్ గుప్తా, లైన్ మెంబర్లు లేళ్లఏడుకొండలు, పులిపాటి శ్రీనివాసరావు, మద్దినేని శ్రీనివాసరావు, సంగు రాంప్రసాద్, ఆలమూరు చంద్రం, బాలాజీ, ప్రసాద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నో పరీక్ష ఫీజు గడువు ఈ నెల 20 వరకు పొడిగింపు

**విజయవాడ, అక్టోబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**

ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిసెంబర్ 2025లో నిర్వహించే టర్మ్ ఎండ్ పరీక్షలకు ఆన్‌లైన్ ద్వారా చెల్లించే పరీక్ష ఫీజు గడువు తేదీని ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు ఇగ్నో ప్రాంతీయ కేంద్రం రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కె.సుమలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 21వ తేదీ నుంచి 26వ తేది వరకు రూ.1100 ఆలస్య రుసుముతో ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాలన్నారు. డిసెంబర్ సెషన్‌కు సమర్పించే అసైన్‌మెంట్ తేదీని కూడా ఈ నెల 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారికి కేటాయించిన అధ్యయన కేంద్రాల్లో సమర్పించాలని సుమలత తెలిపారు. ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని అధికారులకు సూచన

**విజయవాడ, అక్టోబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పాయకాపురంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు తాగునీరు అందిస్తున్న వ్యవస్థను పరిశీలించారు. తాగేందుకు మినరల్ వాటర్ అందిస్తున్నామని వసతి గృహ అధికారులు తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ ఆవరణలోని కిచెన్ గార్డెన్ పరిశీలించి.. గార్డెన్ అభివృద్ధికి అవకాశం ఉన్నందున ఆ దిశగా దృష్టి సారించాలని ఆదేశించారు. పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తగా చూడాలని ఆదేశించారు. ఈ మధ్య ఎవరైనా విష జ్వరాలు లేదా డయేరియా బారిన పడ్డారా అని అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లతోపాటు మిగిలిన అన్ని వసతులు సరైన విధంగా ఉండేలా చూసుకోవాలని.. పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. కలెక్టర్ వెంట వసతి గృహ సంక్షేమ అధికారులు కె.సరోజ గ్రేస్, పి. సుజాత ఉన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు



**విజయవాడ, అక్టోబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**

ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, డి.సి.పి. తిరుమలేశ్వర రెడ్డితో కలిసి బుధవారం బందర్ రోడ్డులోని పోలీస్ కంట్రోల్ రూం మరియు కమాండ్ కంట్రోల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కంట్రోల్ రూంను తనిఖీ చేసి సిబ్బంది పనితీరును గమనించారు. వచ్చిన కాల్స్ లను రిసీవ్ చేసుకుని అధికారులకు తెలియజేయాలని, అనంతరం కాల్ కు వెళ్లిన వారి వద్ద నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, ఎప్పుడూ అప్రంత్తంగా విధులు నిర్వహించాలని తగు సూచనలు చేశారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూం ను పరిశీలించి, అస్త్రం యాప్ ద్వారా నగరంలోని ట్రాఫిక్ రద్దీపై రివ్యూ నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిరంతరం సి.సి.కెమెరాలను పర్యవేక్షించాలని, ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే అధికారులకు సదరు విషయం తెలియజేయాలని, కేసులను పరిష్కరణలో భాగంగా పోలీస్ స్టేషన్ నుండి వచ్చిన వారికి పూర్తిగా సహకరించి వారికి అవసరమైన సి.సి.ఫుటేజ్ లను అందించి కేసులు త్వరగా కొలిక్కి వచ్చేవిధంగా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ తోపాటు డి.సి.పి. తిరుమలేశ్వర రెడ్డి, ఏ.సి.పి. బాను ప్రకాష్ రెడ్డి, ఎస్.బి. ఇన్స్పెక్టర్ డి.వి.రమణ, కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ కనకరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఇన్ఫోసిస్ ట్యాబ్‌లు

- సాంకేతిక పరిజ్ఞానంలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే యత్నం
- ప్రయోగాత్మకంగా మంగళగిరి నియోజకవర్గంలో అమలు

**అమరావతి, అక్టోబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**




ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను సాంకేతిక పరిజ్ఞానంలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఇన్ఫోసిస్ సంయుక్తంగా 'ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్' కార్యక్రమాన్ని చేపడుతున్నాయి. విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గం మంగళగిరిలో ప్రయో గాత్మకంగా తొలుత అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం కింద కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా 38 ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు 30 చొప్పున ఇన్ఫోసిస్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. వీటి ద్వారా 6-9 తరగతుల విద్యార్థులకు డిజిటల్ బోధన అందించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర కరిక్యులంకు అనుగుణంగా ఎస్సీఈఆర్టీ, సమగ్ర శిక్ష కలిసి ట్యాబ్ కంటెంట్‌ను రూపొందించాయి. 6-9 తరగతుల విద్యార్థులకు గణితం, సైన్స్, ఆంగ్లం, జీవన నైపుణ్యాలు బోధిస్తారు.ప్రతి విద్యార్థి తమ ప్రత్యేక లాగిన్ ద్వారా రోజుకు కనీసం గంట, ప్రతి పాఠశాల నాలుగు గంటలు ట్యాబ్‌లను వినియోగించేలా ప్రణాళిక రూపొందించారు. విద్యార్థులు వీడియో పాఠాలను విన్న తర్వాత వాటిపై కొన్ని ప్రశ్నలు ఉంటాయి. వాటికి జవాబులు రాయడం ద్వారా స్వీయ మూల్యాంకనం చేసుకోవచ్చు. ప్రత్యేక ప్లాట్‌ఫాం సాయంతో ఇన్ఫోసిస్ బృందం ట్యాబ్‌ల వినియోగాన్ని పర్యవేక్షిస్తుంది. నెలవారీ నివేదికలను ప్రభుత్వానికి అందిస్తుంది. అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలకు ప్రశంసాపత్రాలు అందిస్తారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు ఇన్ఫోసిస్ సంస్థలో అప్రెంటిస్‌షిప్ అవకాశాలు పొందవచ్చని సమగ్ర శిక్షా అభియాన్ ఎస్పీడీ బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఐదు విశ్వవిద్యాలయాలకు వీసీలను నియమించిన ప్రభుత్వం

- సత్యనారాయణ రాజు, నరసింగరావు, రాజశేఖర్, సుబ్బారావు, జయరామిరెడ్డి

**అమరావతి, అక్టోబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**



రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా రజక వర్గానికి చెందిన ఓ ఆచార్యుడు.. విశ్వవిద్యాలయ ఉపకులపతిగా నియమితులయ్యారు. బీసీల్లో అత్యంత వెనుకబడిన రజక వర్గానికి చెందిన డాక్టర్ వి.వెంకట సుబ్బారావును విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ ఉపకులపతిగా కూటమి ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన కాకినాడ జేఎన్‌టీయూలో మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. మెటీరియల్ సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన ఆయన 15 ఏళ్లుగా అధ్యాపక వృత్తిలో ఉన్నారు. రాష్ట్రంలో ఐదు విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులను నియమిస్తూ ఉన్నత విద్యాశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని 17 యూనివర్సిటీల వీసీలు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఇందులో 9 వర్సిటీలకు గత ఫిబ్రవరిలో ప్రభుత్వం వీసీలను నియమించింది. యోగి వేమన విశ్వవిద్యాలయం వీసీగా నియమితులైన పణితి ప్రకాశ్‌బాబు కేంద్రీయ విశ్వవిద్యాలయం వీసీగా అవకాశం రావడంతో రాజీనామా చేసి, వెళ్లిపోయారు. దీంతో 9 వర్సిటీలకు వీసీ పోస్టులు ఖాళీగా ఉండగా.. తాజాగా ఐదింటిని భర్తీ చేసింది. కొత్త వీసీల్లో ముగ్గురు ఓసీలు కాగా, బీసీ, ఎస్సీల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూనే ప్రతిభ కలిగిన అభ్యర్థులకు అవకాశం కల్పించింది. వీరు ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసా గుతారు. ఇక, శ్రీకృష్ణ దేవరాయ, ఆంధ్రకేసరి, ద్రవిడ, ఉర్దూ విశ్వవిద్యాల యాలకు వీసీలను నియమిం చాల్సి ఉంది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీగా నియమితులైన ఎస్వీఎస్ రాజు ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ లోని బంద యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్, టెక్నాలజీ వీసీగా పని చేస్తున్నారు. గతంలో వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ ఇనిస్టిట్యూట్‌కు డైరెక్టర్‌గా పని చేశారు. హైదరాబాద్ ఐఐటీకి చెందిన పరిశోధన సలహాదారు ప్రొఫెసర్ తాతా నరసింగరావును తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి వీసీగా నియమిం చింది. ఈయన రాష్ట్రపతి నుంచి టెక్నా లజీ డే నేషనల్ అవార్డు-2016 సహా పలు అవార్డులు అందుకున్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ రాజశేఖర్ బెల్లంకొండను కడపలోని యోగి వేమన వర్సిటీ వీసీగా నియమిం చింది. బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో అపార అనుభవం ఈయన సొంతం. యోగి వేమన వర్సిటీలో స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జయరామిరెడ్డిని కడపలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం వీసీగా నియమించింది.

## 'విద్యార్థుల మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత'

**విశాఖ, అక్టోబర్ 9(జర్నలిస్ట్‌ఫైల్):**



విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏపీ మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి డిమాండ్ చేశారు. విశాఖ కేజీహెచ్‌లో పచ్చకామెర్లతో బాధప డుతున్న విద్యార్థులను పరామర్శించారు. అంనతరం, ఆమె మీడియాతో మాట్లాడ ుతూ.. 'విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్టులు చేయించారనేది అబద్ధం. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పచ్చకామెర్లతో ఇద్దరు విద్యార్థులు చనిపోయారు. గురుకుల పాఠశాలలో శాటినేషన్ లోపమే కారణం. ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పరీక్షలు చేయించడం లేదు. అసలు ఎంతమందికి వైద్య పరీక్షలు నిర్వహించారో చెప్పాలి. ఇవాళ మరో ఆరుగురు విద్యార్థులు కేజీహెచ్ వచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పచ్చ కామెర్లతో ఇద్దరు విద్యార్థులు చనిపోయారు'అని 'ధ్వజమెత్తారు.

## రౌడీయిజం చేస్తే ఎవ్వరినీ వదలొద్దు

- రాజకీయ పర్యటన వరకూ అడ్డుచెప్పొద్దు
- నిబంధనలతో కూడిన అనుమతి ఇవ్వండి
- పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేయండి
- జగన్ నర్సీపట్నం పర్యటనపై పోలీసులకు డీజీపీ ఆదేశం

**అమరావతి, అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):**



'రాజకీయ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఏ రాజకీయ పార్టీకైనా అభ్యంతరం చెప్పబోం. కానీ బలప్రదర్శన పేరుతో రౌడీయిజం చేస్తామంటే తాట తీస్తాం' అని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా హెచ్చరించారు. గురువారం విశాఖపట్నంలో మహిళల ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లపై నగర కమిషన్, పోలీసు ఉన్నతాధికారులతో ఆయన బుధవారం సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా ట్రాఫిక్ నియంత్రణ సమర్థంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మాజీ సీఎం జగన్ నర్సీపట్నం పర్యటనపై విశాఖ సిటీ, అనకాపల్లి జిల్లా పోలీసులతో చర్చించారు. హెలికాప్టర్‌లో వెళ్లాలని సూచించినా వినడం లేదని, బల ప్రదర్శన కోసం ఉద్దేశపూర్వకంగా రోడ్‌షో నిర్వహిస్తున్నారని డీజీపీకి పోలీసు అధికారులు వివరించారు. వైసీపీ నాయకుడు గుడివాడ అమర్నాథ్ రెచ్చగొట్టేలా ఓ వర్గం మీడియాలో వ్యాఖ్యలు చేస్తున్నారని వివరించారు. దీనిపై డీజీపీ స్పందిస్తూ.. 'రాజకీయ పర్యటన వరకూ అడ్డుచెప్పొద్దు.. శాంతి భద్రతలకు విఘాతం కలిగించని నిబంధనలతో కూడిన అనుమతి ఇవ్వండి. పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేయండి. డ్రోన్లతో మార్గం మొత్తం పర్యవేక్షించండి. ఎక్కడైనా అదుపు తప్పి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తేఅడ్డుకోండి. రౌడీయిజం చేస్తే ఎవ్వరినీ వదలొద్దు. కరూర్‌లో రోడ్‌షో వల్ల 41మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడటం పోలీసుల బాధ్యత' అని డీజీపీ స్పష్టం చేశారు.



## శ్రీశైలం డ్యాం నుంచి 900 టీఎంసీలు సముద్రంపాలు

**కర్నూలు, అక్టోబరు 9(జర్నలిస్ట్‌ఫైల్):**

శ్రీశైలం డ్యాం నిర్మించిన తరువాత ఈ నీటి సంవత్సరంలో ఇప్పటి వరకు ఎన్నడూ లేనంత రికార్డు స్థాయిలో వరద వచ్చింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో నిన్నటి వరకు (అక్టోబరు 8 నాటికి) ఏకంగా 2,029 టీఎంసీల వరద నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చింది. డ్యాం సామర్థ్యం 215 టీఎంసీలే కావడంతో ఆ సామర్థ్యం మేరకు మాత్రమే నీటిని నిల్వ చేసి వరద వచ్చినప్పుడల్లా దిగువకు వదిలేస్తున్నారు. ఇప్పటి వరకు ఏపీ జలవిద్యుత్తు కేంద్రం 260 టీఎంసీలను, తెలంగాణ జలవిద్యుత్తు కేంద్రం 336 టీఎంసీలను విద్యుదుత్పత్తికోసం వినియోగించి ఆ నీటిని దిగువకు వదిలేశాయి. 176 టీఎంసీలను పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌కు పంపి అక్కడి నుంచి నెల్లూరుకు, ఎస్సార్బీసీ, తెలుగుగంగ, గాలేరు-నగరి కాలువలకు మళ్లించారు. హంద్రీనీవా కాలువకు ఇప్పటి వరకు 18 టీఎంసీలను, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 9 టీఎంసీలను విడుదల చేశారు. అయినా ఎప్పటికప్పుడు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తుండడంతో డ్యాం నిండుకుండలా ఉంటోంది. ఇప్పటి వరకు 1,100 టీఎంసీలను దిగువకు వదిలేయగా అందులో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో సుమారు 200 టీఎంసీలు వినియోగమయ్యాయి. మిగిలిన 900 టీఎంసీలను వృథాగా సముద్రంలోకి వదిలేయాల్సి వచ్చింది. బుధవారం సాయంత్రం ఆరుగంటల సమయానికి డ్యాంలో 884.40 అడుగుల ఎత్తున 212.43 టీఎంసీలు అందుబాటులో ఉండగా... జూరాల, సుంకేసుల, హంద్రీల నుంచి 87,064 క్యూసెక్కుల నీరు చేరుతోంది. శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్తు కేంద్రాల నుంచి 66,148 క్యూసెక్కుల వరద నీటిని నాగార్జునసాగర్‌కు వదులుతున్నారు.

### రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి

శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్తు కేంద్రం నుంచి ఏపీ అధికారులు ఈ నీటి సంవత్సరంలో మొత్తం 1,531 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేయగా, తెలంగాణకు చెందిన శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్తు కేంద్రం అధికారులు 1,693 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేశారు. అక్టోబరు రెండో వారానికే ఆ స్థాయిలో విద్యుత్తును గతంలో ఎప్పుడూ ఉత్పత్తి చేయలేదని జెన్‌కో అధికారులు పేర్కొంటున్నారు.

# డ్రెయిన్ల నిర్మాణానికి పటిష్ట ప్రణాళిక



**గుంటూరు (జర్నలిస్టు ఫైల్) :** డ్రెయిన్ల నిర్మాణంలో పటిష్ట ప్రణాళిక అవసరమని, దీనికి సంబంధించి అధికారులు సమన్వయంతో పని చేయాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు నగరంలోని నాజ్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు డ్రెయిన్ల నిర్మాణానికి అవసరమైన ప్రణాళికల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్ల నిర్మాణంలో ఎదురయ్యే ఇబ్బందులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్ మ్యాప్ తయారు చేయాలని సూచించారు. డ్రెయిన్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గుంటూరు నగరంలో వందల కోట్ల రూపాయలతో సీసీ డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వంలో గుంతలమయంగా ఉన్న రోడ్ల సమస్యలను అధిగమిస్తూ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# తాళాలు వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న దంపతులు అరెస్ట్



**గుంటూరు (జర్నలిస్టు ఫైల్) :** గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు భర్త-భార్య దొంగ దంపతులను అరెస్ట్ చేశారు. జిల్లాపోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో దొంగల అరెస్ట్ వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.

దంపతులు తమ సొంత ఊరు, మండలంలోనే దొంగతనాలు చేస్తూ ఎవరికి అనుమానం రాకుండా వ్యవహరించేవారని తెలిపారు. ఇప్పటివరకు ఈ ఇద్దరిపై 13 దొంగతనాల కేసులు నమోదైనట్లు చెప్పారు. నిందితుల వద్ద నుంచి 173.19 గ్రాముల బంగారం, 226.36 గ్రాముల వెండి, రూ.2,15,000 నగదు, ఒక టెలివిజన్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పగలు రెక్కీ చేసి, రాత్రిళ్లు దోపిడీ చేయడం వీరి శైలిగా విచారణలో తేలిందని చెప్పారు. దొంగిలించిన సొమ్మును జల్సాలకు మరియు వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు తెలిపారు.

**కేసు నేపథ్యం:** తూములూరు గ్రామానికి చెందిన మాటూరి మధుసూధనరావు కుటుంబం 28.09.2025న ఇంటికి తాళాలు వేసి బయలుదేరగా, 02.10.2025న తిరిగి రాగానే తలుపులు పగులగొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలు దొంగతనం చేయబడినట్లు గుర్తించారు. ఈ మేరకు కొల్లిపర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు అయింది. తెనాలి డీఎస్పీ జనార్ధన్, తెనాలి రూరల్ సీఐ ఉమేష్ ఆధ్వర్యంలో కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు మరియు సిబ్బంది దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరా దృశ్యాలు, సాంకేతిక ఆధారాలతో నిందితుడు కటారి వెంకటేశ్వర్లు (27), కొల్లిపర గ్రామాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను ఈ దొంగతనంతో పాటు గతంలో మరికొన్ని 13 కేసుల్లో దొంగతనాలు చేసినట్లు అంగీకరించాడు. దొంగిలించిన సొత్తులో కొంత భాగాన్ని తన భార్య కటారి తేజనాగమణి (24)కి ఇచ్చి దాచిపెట్టినట్లు బయటపడింది. ఇద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు.

**నిందితుల నేర పద్ధతి:** నిందితుడు పల్సర్ బైక్‌పై తిరుగుతూ తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, ఇనుపరాడ్డుతో తలుపులు పగులగొట్టి విలువైన ఆభరణాలు, నగదు దోచుకునేవాడు. నేరం చేసిన తర్వాత కూడా అదే ఊరిలో తిరుగుతూ ఎవరికి అనుమానం రాకుండా మాయ చేస్తూ ఉండేవాడు.

**పోలీసుల పట్టుకున్న విధానం:** గ్రామంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌ల ద్వారా నిందితుడి గుర్తింపు చేసి, అతను ఉపయోగించిన బైక్‌తో సహా అదుపులోకి తీసుకున్నారు. దొంగిలించిన బంగారం, వెండి, నగదు, టీవీ, ఇనుపరాడ్డు స్వాధీనం చేసుకున్నారు.

**పాత నేర చరిత్ర:** సిఆర్.157/2024, సిఆర్.29/2025, సిఆర్.115/2025, సిఆర్.35/2025, సిఆర్.114/2025, సిఆర్.121/2025, సిఆర్.58/2025, సిఆర్.117/2025, సిఆర్.116/2025, సిఆర్.118/2025, సిఆర్.119/2025, సిఆర్.120/2025, సిఆర్.39/2025 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.

ఈ దర్యాప్తులో దిశానిర్దేశం చేసిన తెనాలి డీఎస్పీ బి. జనార్ధన్ రావు, పర్యవేక్షణ చేసిన తెనాలి రూరల్ సీఐ ఆర్. ఉమేష్, నిందితుడిని అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన కొల్లిపర ఎస్సై పి. కోటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్స్ రామకోటేశ్వరరావు, మురళీకృష్ణ, కానిస్టేబుల్స్ కూర్మారావు, శివరామకృష్ణలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించి ప్రశంసపత్రాలు అందజేశారు.

# రూ.1.80 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గుంటూరు (జర్నలిస్టు ఫైల్) :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 25వ డివిజన్‌లో రోడ్లు, డ్రెయిన్‌లు, కల్వర్టుల నిర్మాణం కోసం రూ.1.80 కోట్ల వ్యయంతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే శ్రీమతి గళ్లా మాధవి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎన్డీయే కూటమి నేతలు, కార్పొరేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ 25 డివిజన్ నగరానికి శివారుగా ఉండి, చాలా కాలంగా అభివృద్ధి దృష్టికి దూరంగా ఉంది. రోడ్లు, డ్రెయిన్‌లు, నీటి సరఫరా వంటి ప్రాథమిక సౌకర్యాలు లేని పరిస్థితి ఉండేది. ముఖ్యంగా లక్ష్మీనగర్ ఏరియాలో తాగునీటి సమస్య చాలా కాలంగా ఉంది. ఇప్పుడు పైపులైన్‌లు వేసి, డ్రెయిన్‌లు నిర్మించి, సీసీ రోడ్లు వేసే పనులకు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ఇది ప్రజల సహకారంతోనే సాధ్యమైంది" అని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. వర్షాకాలం కారణంగా కొంతమంది ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ, అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజల సౌకర్యం కోసం అందుబాటులోకి తీసుకురావడమే మా ప్రధాన లక్ష్యం" అని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు.

"ఎక్కడైనా పనుల్లో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. క్వాలిటీ మెజర్‌మెంట్స్ సరిగా చేయకపోతే కాంట్రాక్ట్ రద్దు చేయడానికీ, లైసెన్స్ రద్దు చేయడానికి కూడా వెనుకాడమన్నారు. ప్రజలు ఎక్కడైనా లోపం గమనిస్తే వెంటనే మాకు తెలియజేయాలి ౹ మేము వెంటనే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. లక్ష్మీ నగర్ 1వ లైన్ మరియు క్రాస్ రోడ్ల వద్ద రూ. 50.00 లక్షలతో CC డ్రెయిన్ మరియు CC కల్వర్టులు నిర్మాణం. లక్ష్మీ నగర్ 1వ లైన్ రోడ్లు మరియు 1/6వ లైన్ ఎక్స్‌టెన్షన్ క్రాస్ రోడ్ వద్ద రూ. 50.00 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం. జోసెఫ్ నగర్, పట్టం సెట్టి కాలనీ క్రాస్ రోడ్ల వద్ద రూ. 80.00 లక్షలతో %జజ% డ్రెయిన్లు, రోడ్లు మరియు CC కల్వర్టులు.లిమొత్తం వ్యయం : రూ.1.80 కోట్లు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గాలం వెంకటేశ్వర్లు, కదిరి సంజయ్, బీజేపీ బాబు, తోట చిన్ని, చెంబేటి మణికుమారీ, బాబు, ప్రసాద్ , ఖాజా ఖాన్, వెంకట్రావు, బుల్లబ్బాయి, కోటయ్య,వేణు, పవన్,గుర్రం ప్రసాద్, ఖర్జూర శ్రీనివాస్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తగా బాణసంచా కాల్చండి.. సురక్షితంగా ఉండండి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** దీపావళి పండగకు బాణాసంచా విక్రయించు షాపుల అనుమతులకు ఈ నెల 17వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా తాత్కాలిక షాపులు పెట్టుకొనుటకు అనువైన ఖాళీ ప్రదేశాలను గుర్తించాలని అధికారులను ఇప్పటికే ఆదేశించడం జరిగిందన్నారు. దుకాణాల ఏర్పాటుకు 17వ తేదీ వరకు ధరఖాస్తులు సమర్పించాలని, అనుమతులు లేకుండా బాణాసంచాలు విక్రయించరాదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా విక్రయిస్తున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

**మార్గదర్శకాలు పాటించాలని ఆదేశం :** దీపావళి పండుగ సందర్భంగా విక్రయదారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ కోరారు. భారత ప్రభుత్వ సంస్థ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్ ప్లోజివ్స్, పెట్రోలియం అండ్ ఎక్స్ ప్లోజివ్స్ పేఫ్టీ ఆర్గనైజేషన్ (నాగ్పూర్) దీపావళి పండుగ సందర్భముగా బాణాసంచా కాల్పు విషయమై ఈ క్రింది మార్గదర్శకాలను నిర్దేశించడం జరిగిందని, వాటిని పాటించాలని విజ్ఞప్తి చేశారు.

**ఇలా చేయాలి :** లైసెన్సుకలిగి ఉన్న విశ్వసనీయ అమ్మకందారుల నుండి బాణసంచా కొనుగోలు చేయాలి



బాణసంచా వినియోగాన్ని ఎల్లప్పుడూ పెద్దలు పర్యవేక్షించాలి

బాణసంచాపై ముద్రించవబడిన భద్రతా జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలి

బాణసంచా కాల్చడానికి కొవ్వొత్తి లేదా అగర్బత్తిని వాడవలెను

ప్రారంభ మంటలను ఆర్పడానికి ఎల్లప్పుడూ ఒక బకెట్ నీటిని అందుబాటులో ఉంచండి

ఏరియల్ బాణసంచాను సురక్షిత ల్యాండింగ్ జోన్లో ఉపయోగించాలి

బాణసంచాను నీటిలో నానబెట్టి వాటిని సరిగ్గా పారవేయండి.

బాణసంచా కాల్చే సమయంలో ఇలా చేయకూడదు

రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య శబ్దాలను వెదజల్లే బాణాసంచా పేల్చవద్దు

బాణాసంచాను చేతిలో పట్టుకొని కాల్చవద్దు. వాటిని క్రింద పెట్టి, ఆపై వాటిని మండించి, దూరంగా నడవండి

బాణసంచా కాల్చడానికి ఏదైనా కంటైనర్లో పెట్టవద్దు

ఏదైనా పనిచేయని బాణాసంచాను విడిచిపెట్టవలెను

బహిరంగ ప్రదేశంలోకి వెళ్ళే పథంలో అంతరాయం కలిగించే కట్టడముల ప్రవేశం, కిటికీలు దగ్గర ఎప్పుడూ ఏరియల్ (ఓవర్ హెడ్ అడ్డంకులు చెట్లు, ఆకులు, తీగ మొదలైనవి) బాణసంచా కాల్చవద్దు. భవనం/ఇండ్లు, కిటికీల వద్ద ఇతర బాణసంచా కాల్చకండి. ఓపెన్ గ్యారేజ్ డోర్/ విండో ఏరియల్ బాణసంచాను లోపలకు ఎగరడానికి అవకాశం ఇస్తుంది

ఇంటి లోపల ఎప్పుడూ బాణసంచా ఉపయోగించవద్దు . ౦బహిరంగ మార్గంలో కాకుండా ఆరుబయట బాణాసంచా ఉపయోగించండి. ఎప్పుడూ బాణసంచాతో ప్రయోగాలు చేయవద్దు లేదా స్వంతంగా బాణసంచా తయారు చేయవద్దు. వెలగని బాణసంచాని మళ్లీ వెలిగించవద్దు (15 నుండి 20 నిమిషాలు వేచి ఉండి), ఆపై దానిని ఒక బకెట్ నీటిలో నానబెట్టండి. నకిలీ బాణాసంచా ఉపయోగించవద్దు. పిల్లలను ఒంటరిగా బాణసంచా కాల్చడానికి అనుమతించవద్దు. ప్రజలు, విక్రయదారులు సురక్షిత చర్యలు తీసుకుని దీపావళిని ఆనందంతో, సంతోషంతో జరుపుకోవాలని కోరారు. ఎటువంటి ప్రమాద పరిస్థితులకు తావివ్వరాదని కలెక్టర్ సూచించారు.

# దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్) :** భారతదేశంలో దివ్యాంగులకు అమలు చేస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్లను ప్రతి కేటగిరీలో సమాంతరంగా కాకుండా మొత్తం మీద నాలుగు శాతం రిజర్వేషన్ దివ్యాంగులకు అమలయ్యే విధంగా చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ప్రపంచ అంధుల సంఘం అధ్యక్షులు సంతోష్ కుమార్ రుంగ్టా విజ్ఞప్తి చేశారు.

ఈనెల 9వ తేదీ గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో శ్రీ పబ్బరాజు వేంకటేశ్వర రావు, రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, ప్రపంచ అంధుల సంఘం అధ్యక్షులు సంతోష్ కుమార్ రుంగ్టా మీడియాతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది.

సంతోష్ కుమార్ రుంగ్టా ప్రసంగిస్తూ రాత సహాయకులతో అంధులు దశాబ్దాల నుండి పోటీపరీక్షలకు హాజరవుతుండగా నేడు సాంకేతిక నైపుణ్యాన్ని, కంప్యూటర్లను వినియోగించి అంధులు తమకు తాముగా స్వయంగా పరీక్షలు వ్రాయాలనడం భావ్యం కాదని పేర్కొంటూ అంధులందరూ కంప్యూటర్ పరిజ్ఞానం, సాంకేతికత అందిపుచ్చుకున్నప్పుడే ఈ విధానం సాధ్యపడుతుందని, అప్పటివరకు రాత సహాయకులను ఉపయోగించుకునే వెసులుబాటును కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అంధుల పట్ల చూపే జాలి, దయ, దాతృత్వాల కంటే వాళ్లకు సమాన అవకాశాలు, నైపుణ్యాలను అందించాలని కోరారు.

జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ శ్రీ పబ్బరాజు వేంకటేశ్వర రావు, రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ స్మారక మానవ సేవా జాతీయ పురస్కారం అందుకుంటున్న సంతోష్ కుమార్ రుంగ్టా అంధుల జీవితాలలో వెలుగులు నింపేందుకు గత మూడు దశాబ్దాలుగా అవిరళ కృషి జరిపారన్నారు. అంధత్వాన్ని అధిగమించి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ జనరల్ సెక్రటరీగా, ప్రపంచ అంధుల సంఘం అధ్యక్షునిగా వారు చేసిన కృషి ఫలితంగా 2016 లో భారత్ పార్లమెంట్ దివ్యాంగుల చట్టమును ఆమోదించి అమలు చేస్తుందన్నారు.

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రంగయ్య ప్రసంగిస్తూ ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో శ్రీ పబ్బరాజు వేంకటేశ్వర రావు, రాజ్యలక్ష్మి




స్మారక మానవ సేవా జాతీయ పురస్కార కార్యక్రమానికి సేవా తత్పరులు అందరూ హాజరుకావాలని కోరారు.

పబ్బరాజు వేంకటేశ్వర రావు, రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఆనంగి పూర్ణచంద్ర రావు ప్రసంగిస్తూ ప్రపంచవ్యాప్తంగా అంధులు 5 కోట్ల మంది ఉండగా అందులో 50 లక్షల మంది భారతదేశంలోనే ఉన్నారని తెలిపారు. దృష్టిలోపంతో ఉన్నవాళ్లు ప్రపంచవ్యాప్తంగా 30 కోట్ల మంది ఉంటే, భారతదేశంలో 4 కోట్ల మంది కొనసాగుతున్నారని తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా షిర్డీ సాయి దీన జన సేవా సమితి అంధుల జీవితాలలో మార్పులు తెచ్చేందుకు కృషి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్ పర్సన్ ఉప్పలపాటి మధుసూదన రావు, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి ప్రసంగించారు.

# ఆటోనగర్ అభివృద్ధికి సహకరించండి



**గుంటూరు (జర్నలిస్టు ఫైల్) :** బడుగు, బలహీన వర్గాలు అత్యధికంగా ఉన్న గుంటూరు తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ విన్నవించారు. గురువారం వెలగపూడిలో సీఎం చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే నసీర్ కలిశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అన్ని విభాగాలలోనూ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. గుంటూరు నగరంలోని ఆటో నగర్ ప్రాంతం గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రతి రోజూ సుమారు 30 వేల మంది కార్మికులు పని చేస్తుంటారని,, వందల సంఖ్యలో వ్యాపారులు ఉన్నారని వివరించారు. కనీస మౌలిక వస్తువులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఈ నేపథ్యంలో ఆటోనగర్ ప్రాంత రూపురేఖలు మార్చేందుకు సహకారం అందించాలని విన్నవించారు. వీటితోపాటు నియోజకవర్గంలో వెనుకబడిన కాలనీలు చాలా ఉన్నాయని, ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నగర సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని వివరించారు.

# ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేయాలి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** నియోజకవర్గ స్థాయిలో ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ (ఎస్.జి.ఎస్.ఎస్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.10, 11 తేదీల్లో ఏ.సి కళాశాలలో జీఎస్టీ తగ్గిపు ధరల పట్ల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎగ్జిబిషన్ - సేల్ ద్వారా ప్రజల్లో అవగాహన, తగ్గిన ధరల ప్రయోజనాలు తెలియజేయాలన్నారు.

జీఎస్టీ 2.0 సంస్కరణల వలన వివిధ రంగాల్లోని వస్తువులపై తగ్గిన పన్నుల శాతం పై ప్రజలకు అవగాహన కల్పించటానికి జిల్లాలో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గం స్థాయిలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ పెద్ద ఎత్తున ఎగ్జిబిషన్ - సేల్ ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా ప్రజలకు స్పష్టమైన అవగాహన కలుగుతుందని, ధరల తగ్గుదలను తెలుసుకోగలరని అన్నారు. ఎగ్జిబిషన్లో చిన్న పిల్లలు చదువు కొనుటకు పుస్తకాలు, నోట్ బుక్స్, గ్రాఫ్ లు, పెన్సిల్స్, రబ్బర్లు, పెన్స్., గృహ ఉపకరణాలు, టీవీలు, ఏసీలు, ఫ్రిజ్ లు., సెల్ ఫోన్స్, స్కూటర్స్, మోటార్ సైకిల్స్, కార్లు, ఇతర వాహనాలు తగ్గించిన రేట్లతో పాటు దీపావళి ఆఫర్లతో అతి తక్కువ ధరలకు విక్రయించడం వలన ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ప్రజలు అందరూ వచ్చుటకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఎగ్జిబిషన్ లను బహిరంగ ప్రదేశాలు, కళ్యాణ మండపాలు వంటి వేడుకలలో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

వ్యవసాయ రంగంలో ఆధునిక పనిముట్లపై ఉన్న 12, 18 శాతం జి.ఎస్.టి 5 శాతానికి తగ్గిందన్నారు. 18 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన సెమి ట్రైలర్ (రోడ్డు ట్రాక్టర్లు మినహా) ట్రాక్టర్లుకు 12 శాతం నుండి ఐదు శాతానికి, ట్రాక్టర్ టైర్లు, ట్యూబులు, ట్రాక్టర్ భాగాలు - బ్రేకులు, గేర్ బాక్స్, క్లచ్, చక్రాలు, స్టీరింగ్, రేడియేటర్, సైలెన్సర్, హైడ్రాలిక్స్, ఫెండర్లు మొదలైన వాటిపై 18 నుండి 5 శాతానికి జీఎస్టి తగ్గిందన్నారు. హార్వెస్టర్లు/ నూర్చే యంత్రాలు, భాగాలు., నేల తయారీ, సాగు యంత్రాలు, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం యంత్రాలు, స్ప్రింక్లర్లు, బిందు సేద్యం, చేతిపంపులు, కంపోస్టింగ్ యంత్రాలుపై 12 శాతం నుండి ఐదు శాతానికి తగ్గిందని వివరించారు. కొత్త జీఎస్టీ వల్ల రైతులకు హెక్టారు విస్తీర్ణంలో కూరగాయలు, మిరపకాయలు, మొక్కజొన్న పంటలకు రూ.5 వేలు, అరటి, బొప్పాయి, మల్లె, పత్తి పంటలకు రూ 3,500, కో కో, జామ, అధిక సాంద్రత మామిడి పంటలకు రూ.1700, నిమ్మ, చీని, జీడి మామిడి పంటకు రూ.1800 రూపాయలు, మామిడి, కొబ్బరి, సపోటా పంటకు రూ.1500, ఆయిల్ పామ్ కు రూ .1800, వేరుశనగ, పప్పు ధాన్యాలకు రూ.1414 ప్రయోజనం కలుగుతుందన్నారు.

**పశు సంవర్ధక వస్తువులపై 5, 0 శాతం :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక రంగంలో కొన్ని వస్తువులపై 12 నుండి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గించడం జరిగిందని, కొన్ని వస్తువులపై ఉన్న ఐదు శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం జరిగిందని చెప్పారు. కొన్ని రకాల పాలు, పాల ఉత్పత్తులు, మాంస ఉత్పత్తులు, గడ్డి కత్తిరించే యంత్రాలు, జంతు కొవ్వులు - నూనెలు, బయోగ్యాస్ ప్లాంట్ తదితర అంశాలపై 12 నుండి ఐదు శాతానికి తగ్గించడం జరిగిందని తెలిపారు. కొన్ని రకాల పాలు, పాల ఉత్పాదకాలు, పశు ఔషధాలు, పశు వైద్య పరికరాలపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం జరిగిందని అన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు పక్కా ప్రణాళిక

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో, (జర్నలిస్ట్ ఫైల్)** కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో గురువారం. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ 2025 -26 లో ధాన్యం సేకరణపై అవగాహన , సదస్సు జరిగింది. ధాన్యం కొనుగోలుపై శిక్షణ సదస్సును జిల్లా సంయుక్త కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ , పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ తులసితో కలసి నిర్వహించారు. ఈ అవగాహన, శిక్షణ తరగతులలో జిల్లాలోని మండల గ్రామ వ్యవసాయాధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, తాసిల్దార్లు, హెల్పర్స్ , మిల్లర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో రైతుసేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 50 మెట్రిక్ తన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. ధాన్యం కనీస మద్దతు ధర సాధారణ రకం (కామన్) క్వింటాల్ (100కిలోలు) రూ.2369/- లుగా, ' %ూ%' గ్రేడ్ రకము క్వింటలు (100కిలోలు) రూ.2,389/-లుగా నిర్ణయించటం జరిగిందన్నారు.గత సంవత్సరం మద్దతు ధర కన్నా రూ.69/- లు ఈ సీజన్ లో అధకంగా చెల్లించడం జరుగుతుందన్నారు. గ్రేడ్




'ఏ' రకం ధాన్యం నాణ్యతకు 5 నాణ్యతా పరీక్షలై నా వ్యర్థ పదార్థాలు రంగు మారిన ధాన్యం, కుచించుకు పోయిన ధాన్యం గింజలు , తక్కువ శ్రేణివి , తేమ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్కూళ్ళలో మిడ్ డే మిల్స్ నిర్వహణకు, సంక్షేమ హాస్టల్స్ కొరకు గుంటూరు జిల్లాను స్పెషల్ గా సెలక్ట్ చేసికొని ధాన్యం సేకరణ చేయనున్నట్లు తెలిపారు. ధాన్యం 17 శాతం కంటేఎక్కువ తేమ శాతం వుంటే ఆరబెట్టుకొని 7 శాతం కంటే తక్కువగా వచ్చినప్పుడే రైతులు విక్రయించేలా టెక్నికల్ అసిస్టెంట్లు చూడాలన్నారు. ఏ రైతు కూడా కనీస మద్దతు ధరకన్నతక్కువకు అమ్ముకోవలసిన పని లేదని, రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులు తమ ధాన్యాన్ని విక్రయించు కోవచ్చన్నారు. రైతు తన పంటను ఇ పంటనందు నమోదు చేసుకొని ekyc పూర్తి చేసిన రైతుల వద్ద నుండే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం వెరైటీలు చేసేటప్పుడు వి.ఎ.ఓ.లు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులకు 40 కేజీల గోనె సంచులు ( గన్నీ బ్యాక్స్ ) 4.74కి అందించడం జరుగుతుందన్నారు. ధాన్యం నాణ్యతను పరిశీలించడానికి (%ూ%) టెక్నికల్ సిబ్బంది కళ్ళాల వద్దకే వచ్చి నాణ్యతను పరిశీలిస్తారన్నారు. ధాన్యం సేకరించే ప్రతి రైతు వద్ద నుండి బయోమెట్రిక్ ( వేలిముద్రలు ) సంబంధిత రైతు సేవ కేంద్రం నందు రైతు తప్పని సరిగా ఇవ్వాల్సి వుందన్నారు. జిపిఎస్ అమర్చిన వాహనం ద్వారా రైతు కోరిన మిల్లుకు ధాన్యం పంపించడం జరుగుతుందని, ఒకేసారి ఇద్దరు, ముగ్గురివి కలసి ఒకే వాహనంలో ఒకే మిల్లుకు పంపించడం కూడా జరుగుతుందన్నారు. రైతుల బ్యాంకు అనుసంధారిత బ్యాంకు ఖాతాలలో డబ్బా జమ చేయడం జరుగుతుందన్నారు. పౌర సరఫరాల జనాల్ మేనేజర్ తులసి మాట్లాడుతూ ,ధాన్యం విక్రయించుటలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, ఏదైన ఫిర్యాదు చేయటానికి టోల్ ఫ్రీ నెంబర్ 1967లో ఉదయం 08.00 గంటల నుండి సాయంత్రం 07.00 వరకు సంప్రదించమన్నారు. గుంటూరు జిల్లా కంట్రోలు రూమ్ నెం.9491392717 గా వుందన్నారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండ్లమూడి వెంకయ్య చౌదరి మాట్లాడుతూ జిల్లాలోని 90 మిల్లులలో 24 మంది మిల్లర్లు మాత్రమే రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తారన్నారు. మిల్లర్లకు , రైతులకు మధ్య అను సంధానం చేసి రైతుసేవా కేంద్రాల సిబ్బందేనని, మిడ్డే మిల్స్ కు , సంక్షేమ హాస్టల్స్ కు ఇవ్వాల్సి వుంది కాబట్టి క్వాలిటీ ధాన్యం అందించే భాద్యత రైతు సేవ కేంద్ర సిబ్బంది పై వుందన్నారు. 17 శాతం కంటే తక్కువ తేమ శాతం ఉండేల చూడాలన్నారు. జాయింట్ ఎనాలసిస్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తాసిల్దార్లు , మండల వ్యవసాయ అధికారులు , మిల్లర్లు తదితరుల అభిప్రాయాలు వెల్లడించారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటాం



**ఉండవల్లి(జర్నలిస్ట్ ఫైల్) :** మనమంతా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులం అని, కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కార్యకర్తలను నేరుగా కలిసి వారి సమస్యలను పరిష్కరిస్తున్న మంత్రి లోకేష్.. నేడు ఉండవల్లి నివాసంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం పాల్వాయిగేట్ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త నంబూరి శేషగిరిరావు కుటుంబ సభ్యులను పిలిపించుకుని మాట్లాడారు. 2024 ఎన్నికల సమయంలో పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేస్తుండగా పోలింగ్ ఏజెంట్ గా ఉన్న శేషగిరిరావు వీరోచితంగా పోరాడి అడ్డుకున్నారు. దీంతో వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడి ఆయనను తీవ్రంగా గాయపరిచారు. రెండు నెలల క్రితం ఆయన గుండె పోటుతో మరణించారు. ఈ నేపథ్యంలో దివంగత శేషగిరిరావు సతీమణి కృష్ణవేణితో పాటు కుమారుడు, కుమార్తె, ఇతర కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకున్న మంత్రి లోకేష్.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

**నంబూరి శేషగిరిరావు మా అందరికీ స్ఫూర్తిగా నిలిచారు :** ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పాల్వాయిగేట్ ఈవీఎం ధ్వంసం ఘటనలో నంబూరి శేషగిరిరావు చాలా గట్టిగా పోరాడి మా అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, తామంతా శేషగిరిరావు కుటుంబానికి అండగా ఉంటామని, కుటుంబ బాధ్యతను వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

# జగన్నాటకాలు జనం నమ్మరు



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన పూర్తిగా విఫలమైందని గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. .ఉత్తరాంధ్ర ప్రజలు జగన్‌కు బుద్ధి చెప్పారు. ప్రజా హాజరు లేకపోవడంతో జగన్ ఆగ్రహంతో, నిరాశతో మాట్లాడారని తెలిపారు. ఆయన ప్రెస్ మీట్‌లో అరుపులు, పెడబొబ్బలు పెట్టారని, ఆయన ఉపన్యాసంలో ప్రజలకు మేలు చేసే ఎటువంటి విషయం లేకుండా పురాణం చెప్పినట్లు ఉందని విమర్శించారు. ఆయన ఆర్భాటం కోసం పోలీసుల ఆంక్షలను లెక్కచేయకుండా భారీ ర్యాలీలు నిర్వహించి, సామాన్యులకు ఇబ్బంది కలిగేలా జాతీయ రహదారిని దిగ్బంధం చేసి శాంతియుత వాతావరణాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేశారని ఆరోపించారు. జగన్ కు పీపీపీ మోడల్ గురించి మాట్లాడే అర్హతే లేదని పేర్కొన్నారు. తానే అధికారంలో ఉన్నప్పుడు గంగవరం పోర్టు, భోగాపురం ఎయిర్‌పోర్టు, మచిలీపట్నం పోర్టు లాంటి ప్రాజెక్టులను పీపీపీ మోడల్‌లోనే ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు అదే విధానంపై వ్యతిరేకత చూపడం హాస్యాస్పదమని అన్నారు. అంతేకాదు 2020లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిని కూడా జగనే పీపీపీ మోడల్‌లో అప్పగించారని తెలిపారు. అయినా ఈరోజు పీపీపీ అంటే ప్రైవేటీకరణ అని అర్థం చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. జగన్ హయాంలో వైద్య కాలేజీల పేరుతో అబద్ధాలు మాత్రమే చెప్పారని అన్నారు. కాలేజీల ఫౌండేషన్లు వేయడమే తప్ప, వాటిని పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ఉదాహరణగా నర్సీపట్నం మెడికల్ కాలేజీని చూపుతూ మొత్తం ఖర్చులో కేవలం 2.14 శాతం (రూ.10.76 కోట్లు) మాత్రమే ఖర్చు చేశారని చెప్పారు. మిగిలిన బకాయిలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం చెల్లించి కాలేజీని పూర్తి చేస్తోందని వివరించారు. జగన్ హయాంలో కాంట్రాక్టర్లకు కిక్‌బ్యాగ్‌లు ఇవ్వకపోతే పనులు నిలిచిపోయేవని, అదే కారణంగా కాలేజీలు పూర్తి కాలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీ మోడల్ ద్వారా పేదలకూ, మెరిట్ విద్యార్థులకూ మేలు జరుగుతుందని వివరించారు. ఈ విధానం ప్రకారం 70% సేవలు ఉచితంగా అందుతాయని, మిగిలిన 30% మాత్రమే ప్రైవేట్ చార్జీలుగా ఉంటుందని తెలిపారు. అంతేకాదు, పీపీపీ మోడల్ ద్వారా కాలేజీలు, ఆసుపత్రులు ప్రభుత్వం మీద ఆర్థిక భారం లేకుండా నిర్మించబడతాయని, 33 ఏళ్ల తర్వాత తిరిగి ప్రభుత్వానికి అప్పగించే విధానం ఉందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మోడల్ విజయవంతంగా నడుస్తుందని, వైసీపీ మాత్రం రాజకీయ లాభం కోసం అబద్ధ ప్రచారం చేస్తోందని విమర్శించారు. జగన్ నర్సీపట్నం యాత్ర పూర్తిగా ఫెయిలైందని, ప్రజలతోపాటు ఆయన పార్టీ కార్యకర్తలు కూడా పెద్దగా స్పందించలేదని పేర్కొన్నారు. ప్రజల స్పందన లేకపోవడంతోనే జగన్ ఫ్రస్ట్రేషన్‌లో ప్రెస్ మీట్‌లో అరుపులు పెడుతున్నారని అన్నారు. నర్సీపట్నం కాలేజీ వద్ద ప్రెస్ మీట్ పెట్టడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. అతని పాలనలో పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యారని, ప్రజలే జగన్‌కు చెంపదెబ్బ కొట్టారని వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీలు తెచ్చానని చెప్పుకుంటూ జగన్మోహన్ రెడ్డి.. వాటిని పూర్తి చేయకుండా రుషికొండ ప్యాలెస్ కోసం రూ.800 కోట్లు ఖర్చు పెట్టారని విమర్శించారు. విశాఖపట్నం నగరంలో అంతర్జాతీయ మహిళల వన్డే ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్‌తో పాటు పలు కీలక జాతీయ కార్యక్రమాలు జరుగుతున్న కీలక సమయంలో జగన్ మోహన్ రెడ్డి పర్యటించి శాంతి భద్రతలకు విఘాతంగా కలిగించాలని అనుకున్నారు.ఆయన పర్యటనకు ఆంక్షలు విధించి అనుమతి ఇచ్చారు. అయినప్పటికీ, జగన్ మోహన్ రెడ్డి వర్గం పోలీసుల ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయకుండా వ్యవహరించింది. ఇతర ప్రాంతాలను అనేక మంది తీసుకొచ్చి నిబంధనలను బేఖాతరు చేస్తూ భారీ సంఖ్యలో వాహనాలతో ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసిన జగన్ పాలన తర్వాత, ఇప్పుడు చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు కృషి చేస్తున్నారు. ప్రజలు అబద్ధాలకు లోనవకుండా వాస్తవాలు గుర్తించాలి, పీపీపీ మోడల్‌లో విద్య, వైద్యం రంగాలలో జరుగుతున్న మార్పులను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆయన చేసిన అక్రమాలు, దోపిడీలు స్పష్టంగా అర్థం చేసుకున్నారు. ఆయన వైఫల్యం కారణంగా వందలాది మంది వైద్య విద్యకు దూరం అయ్యారు కాబట్టి, జగన్ మోహన్ రెడ్డి ఆ కాలేజీల వద్దకు వెళ్లి లెంపలేసుకొని 'క్షమాపణ బండ' నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# ఓంక్యాప్ ద్వారా లక్ష బ్లూకాలర్ ఉద్యోగాల కల్పనే లక్ష్యం

- అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయండి
- ఐటిఐల అభివృద్ధికి మిషన్ మోడ్ లో చర్యలు చేపట్టండి
- స్కిల్ డెవలప్ మెంట్ సమీక్షలో మంత్రి నారా లోకేష్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఓం క్యాప్ ద్వారా రాబోయే అయిదేళ్లలో లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు రూట్ మ్యాప్ రూపొందించి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులతో మంత్రి నారా లోకేష్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... నర్సింగ్, వెల్డర్స్, ట్రక్కర్స్, బిల్డింగ్ వర్కర్లకు యూరప్ తోపాటు జర్మనీ, జర్మనీ, ఇటలీల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. నర్సింగ్, ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యనభ్యసించిన యువతీయువకులకు ఆయా భాషల్లో శిక్షణ ఇచ్చి, విదేశాల్లో ఉద్యోగాలు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సింగ్ ఉద్యోగాలకు సంబంధించి కేరళ మోడల్ ను అధ్యయనం చేయాలని అన్నారు. యూరప్ జిసిసిలలో డిమాండ్ ఉన్న ఉద్యోగాలపై దృష్టిసారించండి, అందుకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఓంక్యాప్ ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 2,774 మంది నర్సింగ్ అభ్యర్థులు విదేశీభాషల్లో శిక్షణ పొందుతున్నారని అధికారులు తెలిపారు. జర్మనీ, ఇతర విదేశీ భాషల్లో శిక్షణ కోసం DEFA, TELC (The European Language Certification) జర్మన్ లాంగ్వేజెస్ ఎసెస్ మెంట్ సెంటర్ ను రాష్ట్రంలో ఏర్పాటుచేయడానికి ఎంఓయు చేసుకున్నట్లు చెప్పారు. నైపుణ్యం పోర్టల్ పై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇందులో 23 విభాగాల డాటా బేస్ ను ఇంటిగ్రేట్ చేసినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో నెలకొని ఉన్న 4,639 భారీ, మధ్యతరహా పరిశ్రమలతో సంబంధించి వారికి అవసరమైన విధంగా వర్క్ ఫోర్స్ ను సిద్ధం చేయాలని అన్నారు. వచ్చేనెలలో పోర్టల్ ప్రారంభించే సమయానికి ఉద్యోగాలకు సంబంధించి సంపూర్ణ సమాచారాన్ని యువతకు అందుబాటులోకి తేవాలని చెప్పారు.

రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలను మిషన్ మోడ్ లో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఐటిఐలలో మౌలిక సదుపాయాలు, ఆధునీకరణ పనుల కోసం రూ.322 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఐటిఐలల్లో ప్రస్తుతం అడ్మిషన్లు పెరిగాయని, అయితే సిబ్బంది కొరత ఉన్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. పిఎం వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన, పిఎం ఇంటర్న్ షిప్ లలో ఎపిని నెం.1గా నిలపాలని మంత్రి అన్నారు. ఐటిఐలలో కరిక్యులమ్, టెస్టింగ్, ఇంటర్న్ షిప్, సర్టిఫికేషన్, ప్లేస్ మెంట్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని సూచించారు. పిఎం సేతు పథకం కింద ఐటిఐల అప్ గ్రేడేషన్ కు గల అవకాశాలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో 87 పాలిటెక్నిక్ లకు సంబంధించి 646 టీచింగ్, 2183 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు దేశంలోని సక్సెస్ మోడల్ ను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు. హబ్ అండ్ స్పోక్ మోడల్ లో విశాఖపట్నం, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 3 హబ్ లు, వాటిని అనుబంధంగా 13స్పోక్స్ లలో ఐటిఐలను అభివృద్ధి చేయడానికి త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ చెప్పారు. ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ అనుబంధ సంస్థ నామ్ టెక్ (New Age Makers%μ %Institute of Technology) రాష్ట్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్ కార్పొరేషన్ సిఇఓ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల నిర్మాణాల్లో భారీ అవినీతికి పాల్పడ్డ జగన్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాల విషయంలో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి భారీగా అవినీతికి పాల్పడ్డారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. ఒక్కో కళాశాల కోసం రూ.వంద కోట్ల చొప్పున గుత్తేదారుల నుంచి ముడుపులు తీసుకున్నారని ధ్వజమెత్తారు. కమిషన్ల కోసం కక్కుర్తిపడినందున నిర్మాణాలు జరగలేదన్నారు. రూ.400 కోట్ల వరకు ఖర్చు అయ్యే దానికి రూ.500 కోట్ల నుంచి రూ.600 కోట్లకు పరిపాలనా ఆమోద ఉత్తర్వులు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. ప్రైవేటు భూములను కొనుగోలు జరగలేదని పేర్కొన్నారు. కళాశాలల నిర్మాణాలకు ప్రభుత్వ భూములను మాత్రమే కేటాయించారని తెలిపారు. అయినా ఎక్కువ మొత్తంలో కేటాయింపులు జరగడానికి పరిపాలనాపరమైన ఉత్తర్వులు జారీచేయడం వెనుక పెద్ద కమిషన్ల బాగోతం నడిచిందని దుయ్యబట్టారు. గుత్తేదారులు ఇచ్చిన కమిషన్లు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేస్తుండడంతో దిక్కుతోచక...పీపీపీ విధానంలో కళాశాలలను నడిపేందుకు ముందుకొచ్చే వారిని బెదిరిస్తూ.. ఉత్తుత్తి పర్యటనలకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. విజయవాడలో గురువారం భాజపా కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి సత్యకుమార్ విలేకర్లతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి వైఖరిపై నిప్పులు చెరిగారు. వివరాలిలా..!



**అభివృద్ధిని అడ్డుకోవడానికి కుటిల యత్నాలు ! :** పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నడపడంపై అవగాహనరాహిత్యంతో మాట్లాడుతున్న జగన్‌రెడ్డికి హైకోర్టు చేసిన వ్యాఖ్యలు చెంప పెట్టువంటివి. ఎక్కడ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నా అడ్డుకునేందుకు అసందర్భప్రేలాపనలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం జగన్‌రెడ్డి అసత్య ప్రచారాలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు వంటి అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన వైద్య కళాశాలల నిర్మాణాల్లో ఎన్ని మొండి గోడలతో ఉన్నాయో అందరూ చూశారు. ఇప్పుడు నర్సీపట్నం కళాశాల నిర్మాణాన్ని చూసేందుకు జగన్ వెళ్లారు. బలప్రదర్శన చేస్తూ అమాయకులను ఇబ్బందులు పెడుతున్నారు. గతంలో 5 కిలోమీటర్ల దూరానికి హెలికాప్టర్లు వాడిన జగన్ నర్సీపట్నంకు వెళ్తున్న తీరు చూడండి. విశాఖలో క్రికెటు వరల్డ్ కప్ పోటీలను తిలకించేందుకు అభిమానులు తరలివస్తుండగా.. జగన్బలప్రదర్శన చేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి ఓ వ్యతిరేక ప్రచారం తీసుకొచ్చేందుకు నర్సీపట్నం పర్యటనకు జగన్ సిద్ధమయ్యారు. నర్సీపటం కళా శాల నిర్మాణానికి రూ.500 కోట్లు పరిపాలనాపరమైన ఆమోద ఉత్తర్వులు ఇచ్చి... కేవలం రూ.10.80 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. అదే పులివెందుల వైద్య కళాశాలకు ఎక్కువ నిధులు ఇచ్చారు. వైద్య కళాశాలల అభివృద్ధిపై జగన్‌రెడ్డి తన హయాంలో ఎన్నడూ సమీక్ష జరపలేదు. గిరిజన యూనివర్శిటీని సైతం రాకుండా అడ్డుకున్నారు. ఇప్పుడేమో గిరిజనులపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారు. పార్వతీపురం వైద్య కళాశాల నిర్మాణానికి సల సేకరణకూడా చేయలేదు. నర్సీపట్నం నుంచి తిరిగి వచ్చే సమయంలో దండయాత్రగా పాలకొల్లు వెళ్లితే అక్కడ కూడా కళా శాల నిర్మాణాల పునాదులు మాత్రమే కనిపిస్తాయి.

**హైకోర్టు వ్యాఖ్యలు చెంప పెట్టు ! :** కోర్టుల్లో పిటిషన్లు దాఖలుచేస్తున్నారు. వైద్య కళాశాలల పీపీపీ విధానం అడ్డుకునేందుకు హైకోర్టులో వాదించిన వారు వైకాపా ఆసాన న్యాయవాది. పీపీపీ విధానంలో కళాశాలల నిర్మాణాలను నిర్మిస్తే తప్పు ఏమిటని హైకోర్టు ప్రశ్నించడాన్ని జగన్‌రెడ్డి గుర్తుపెట్టుకోవాలి. విద్యార్థులు విస్తృత ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు నడపాలని నిర్ణయించారు. కళాశాలల నిర్మాణాలను రెండేళ్లలో పూర్తిచేసి, విద్యార్థులకు అందుబాబులో తేవాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. పీపీపీ విధానంలో కళా శాలలపై యాజమాన్య హక్కులు ప్రభుత్వంవద్దనే ఉంటాయి. ప్రభుత్వమిచ్చిన భూములు నిర్దిష్ట కాలవ్యవధి తర్వాత ప్రభుత్వ పరిధిలోనికి వస్తాయి. వైకాపా పాలనలోనే 5 కొత్త వైద్య కళాశాలల్లో 50% సీట్లకు ఫీజులు పెట్టారు. కళాశాలల నిర్వహణలో పీపీపీ, ప్రైవేటీకరణ విధానం ఎలా ఉంటుందో జగన్కు బాగా తెలుసు. అయినా సొంత పత్రిక, ఛానెల్ ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నేను కొత్త వైద్య కళాశాలల వ్యవహారంపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించినప్పటికీ.. జగన్, ఆయన పార్టీ నేతల నుంచి స్పందన లేదు. శాసనసభ సమావే శాలకు ఎవరూ హాజరుకాలేదు. శాసనమండలిలో చర్చకు సిద్ధమైనప్పటికీ వైకాపా సభ్యులు అడ్డుకున్నారు. ఇప్పటికైనా తాను చేసిన తప్పులకు జగన్ క్షమాపణలు చెప్పాలి. ప్రజలు రాజకీయంగా సమాధి కట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి జగన్ వ్యతిరేకి

- స్వార్థ రాజకీయం కోసం రాష్ట్ర ప్రజలను, రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు జగన్
- డాక్టర్ అవ్వాలనే పేద విద్యార్థుల కలలకు జగన్ అడ్డుగా నిలుస్తున్నాడు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంపదను దోచుకున్న దోపిడీ పాలనకు ప్రతిరూపమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రజల సంక్షేమం కంటే వ్యక్తిగత లాభాలు, కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన జగన్ పాలనను ప్రజలు మరచిపోలేరన్నారు. జగన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి వ్యతిరేకి. తన స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనుడు. పేద విద్యార్థుల కలలు నిజం కాకుండా అడ్డుకట్ట వేస్తున్నాడు. కానీ, ఈసారి ప్రజలు మోసపోరు నిజం వెలుగులోకి వచ్చింది అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు, వైద్య విద్యా అవకాశాలను విస్తరించేందుకు పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను స్థాపించేందుకు ముందుకు వస్తోందని తెలిపారు. ఈ పీపీపీ విధానం ప్రజలకు మేలు చేసే, వైద్య రంగం అభివృద్ధికి దోహదం చేసే మంచి ఆలోచన అని అన్నారు. అయితే, ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఈ విధానాన్ని కూడా జగన్ వ్యతిరేకించడం విచారకరమని మంత్రి విమర్శించారు. ప్రజలకు మేలు చేసే ఏ కార్యక్రమానికైనా జగన్ వ్యతిరేకిస్తారు. పీపీపీ మోడల్ అనేది ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన నమూనా. ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేట్ పెట్టుబడులు కూడా వస్తే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు లభిస్తాయి అని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన పూర్తిగా ఒక రాజకీయ నాటకం అని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. జగన్ రెడ్డి పర్యటనల్లో ప్రజల సమస్యలకు పరిష్కారం ఉండదు, డ్రామా మాత్రమే ఉంటుంది. ఒకపక్క జగన్ నర్సీపట్నం వస్తుంటే .. మరోపక్క వైసీపీ పార్టీ నేతలు ఆ



పార్టీని వీడుతున్నారని అన్నారు. వైసిపి మాజీ చైర్పర్సన్ ,వైస్ చైర్మన్ తో సహా మరో 1000 మంది వైసీపీ పార్టీ వారు తెదేపాలో చేరారని తెలిపారు.

జగన్ పాలనలో మెడికల్ కాలేజీల పేరుతో కోట్ల రూపాయలు వృథా అయ్యాయి. కాని, ఫలితం మాత్రం శూన్యం. ఇకనైనా జగన్ మేల్కొని, ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి అని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమం కోసం ప్రతి అడుగూ ఆలోచనాత్మకంగా వేస్తోందని మంత్రి తెలిపారు. పీపీపీ విధానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ అధునాతన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణాల విషయంలో జగన్ రెడ్డి చేస్తున్న అబద్ధాలు, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ఒక్కొక్కటిగా బట్టబయలు చేశారు. గంగవరం పోర్టును ప్రైవేటుకు అమ్మేసింది జగన్ ప్రభుత్వం కాదా? విశాఖ స్టీలు భూముల్ని ప్రైవేటుకు అమ్మేయమని చెప్పింది జగన్ కాదా? జగన్ విధ్వంస పాలన వల్ల కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటుంది వాస్తవం కాదా? ఉన్న కొద్దిపాటి నిధులు మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే సంక్షేమ పథకాలకు కోతలు పడవా? ఉద్యోగులకు జీతాలు చెల్లించని స్థితి రాదా? రోడ్లు వేయలేని స్థితి రాదా? ఇలా దెబ్బతీయాలనే కదా జగన్ కుట్ర చేస్తున్నాడని మంత్రి మండిపడ్డారు.

50 శాతం మెడికల్ సీట్లు ప్రైవేటు వారికి కేటాయించింది జగన్ ప్రభుత్వం కాదా అని మంత్రి ప్రశ్నించారు. ప్రజల కోసం మేలు చేసే పీపీపీ విధానాన్ని విమర్శించేది జగన్‌కు తగదు. పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా వస్తాయి, అదే కాకుండా మరో 110 సీట్లు ప్రైవేట్ కోటాలో కూడా పెరిగి మొత్తం 220 సీట్లు విద్యార్థులకు లభిస్తాయి ఇది వాస్తవం అని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం విడుదల చేసిన జీ.ఓ. నెం. 107, 108, 133 ప్రకారం ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50 శాతం సీట్లు ప్రైవేటు కోటాకు కేటాయించారని గుర్తుచేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు జగన్ ప్రభుత్వం ప్రభుత్వ ధనాన్ని ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు. రూ.1550 కోట్లు ఖర్చయినవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులే. నాలుగేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసింది కేవలం 18 శాతం మాత్రమే ఇదే జగన్ పాలనా సామర్థ్యం అని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఇలా ఏళ్లు గడిస్తే 1750 మెడికల్ సీట్లు మురిగిపోయే ప్రమాదం లేదా? అలాగే పీజీ సీట్లు కూడా కోల్పోయే ప్రమాదం ఉన్న విషయం వాస్తవం కాదా? అని జగన్ ను ప్రశ్నించారు.

జగన్ పాలనలో ఆక్సిజన్ లేక చనిపోయిన రోగులు, ఎలుకలు కొరికిన శిశువులు, మందులు లేని ఆసుపత్రులు ఇవన్నీ జగన్ నిర్లక్ష్య పాలనకు ప్రతిబింబం. ఇంత దారుణం వైద్య చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ప్రజల ప్రాణాలతో రాజకీయాలు చేసే జగన్ కు ఈ రాష్ట్రంలో స్థానం లేదు అని మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే ప్రాజెక్టులు ఆపడం, లూటీ చేయడం, అబద్ధాలు చెప్పడం. చంద్రబాబు విజన్ వల్ల వైద్యుల కొరత లేదు జగన్ మిషన్ వల్లే భవిష్యత్తు ప్రమాదంలో ఉంది. పీపీపీ మోడల్ అంటే ప్రగతి %-% వైసీపీ అబద్ధాల మోడల్ అంటే ప్రళయం అని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. పీపీపీ విధానం పేద విద్యార్థులకు మేలు చేసే విధానం అని, కర్నాటకలో 12 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలోనే నిర్మిస్తున్నారని తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు జేగురుపాడు విద్యుత్ ప్లాంట్‌ను పీపీపీ విధానంలో నిర్మించారు అది నేడు ప్రభుత్వ పరమైందని గుర్తుచేశారు. అదే విజన్, అదే ఆలోచనతో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు.

# సిఎంతో మాట్లాడి నెట్వర్క్ ఆసుపత్రుల సమస్యల్ని పరిష్కరిస్తా

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాల సమస్యల్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. విజయవాడలో గురువారంనాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ "సేవల్ని ఆపొద్దని నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలకు కోరుతున్నాను. కూటమి ప్రభుత్వం అధికారంలోచ్చేనాటికి దాదాపు రూ. 2,500 కోట్ల మేర బకాయిలు గత ప్రభుత్వం పెట్టిపోయింది. రూ. 3,800 కోట్లు నెట్వర్క్ ఆసుపత్రులకు కూటమి ప్రభుత్వం చెల్లించింది. రూ. 670 కోట్ల వరకు అధికారులు అప్లోడ్ చేశారు. మరో రూ. 2,000 కోట్లు స్క్రూటినీలో ఉన్నాయి. నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలను నిరంతరం సంప్రదిస్తున్నాం. ఆసుపత్రుల యాజమాన్యాల ప్రతినిధులు కూడా పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా అర్థం చేసుకుంటున్నారు. పేదలకు నిరంతరాయంగా ఎన్టీఆర్ వైద్య సేవలందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని కూడా వాళ్ళు అర్థం చేసుకుంటున్నారు. కానీ బిల్లులు చెల్లించకుండా ఆసుపత్రి నడపడం అసాధ్యం అనే విషయం మాకు కూడా తెలుసు. ఇటివలే మరో రూ.250 కోట్లు విడుదల చేశాం. నెట్వర్క్ ఆసుపత్రుల సమస్యల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాను. ప్రజారోగ్యం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది. అనేక కష్టాలను, ఒత్తిళ్లను తట్టుకుంటూ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు సేవలందిస్తున్నాయి. ప్రభుత్వం వైపు నుంచి వారికి పూర్తి సహకారం ఉంటుంది. గత ప్రభుత్వం పూర్తిగా ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి పెట్టిపోయిన బకాయల కారణంగా ఈ ఇబ్బందికర పరిస్థితి వచ్చింది. సేవల్ని ఆపొద్దు అని కోరుతున్నాం " అని మంత్రి కోరారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** 2025 మే నెలలో నిర్వహించిన బదిలీలలో బదిలీ కాబడి వేరే పాఠశాలకు వెళ్ళినప్పటికీ పాత పాఠశాల వద్ద రిలీవర్ లేకపోవడం వల్ల చాలా మంది ఉపాధ్యాయులు తిరిగి అదే పాఠశాల వద్ద డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు. మెగా డీఎస్సీ-2025 రిక్రూట్ మెంట్ టీచర్లు చేరిన తరువాత అందరినీ రిలీవ్ చేసి తగిన న్యాయాన్ని అందిస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చారని, అయితే డీఎస్సీ-2025 ఖాళీలలో వారి స్థానాలను చూపనివ్వకపోవడం వల్ల ఉపాధ్యాయులు మళ్లీ అదే పాఠశాల వద్ద పనిచేయాల్సి వస్తోంది.

ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని డీఎస్సీ-2025 కౌన్సిలింగ్ పూర్తి అయిన వెంటనే 2025 బదిలీలలో స్థాన చలనం పొందిన అన్ని ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష మన్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామి శెట్టి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అలాగే, సెలవు దినాల్లో 10వ తరగతి విద్యార్థుల కోసం పనిచేసిన ఉపాధ్యాయులకు సీ సీ ఎల్ మంజూరు చేయాలని సంఘం కోరింది.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467